వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 8

శుక్రవారం, ఆగస్టు 18, 2023

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి సెక్యూరిటీ తొలగింపు

హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ ఎ.రేవంత్ రెడ్డికి గన్‌మెన్లను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించింది. ఇప్పటివరకు ఉన్న 2+2 సెక్యూరిటీని మొదట 1+1కు కుదించిన ప్రభుత్వం గురువారం నుంచి వారిని కూడా తొలగించింది. గన్‌మెన్లతో కూడిన సెక్యూరిటీ వాహనాన్ని కూడా ప్రభుత్వం తొలగించింది. పాలమూరు పోలీసులపై ఇటీవల రేవంత్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 1+1 భద్రతను పంపించడంతో.. రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గతంలో ఉన్న మాదిరిగా సెక్యూరిటీ ఉంటే రండి లేదంటే వద్దు'అని చెప్పడంతో గురువారం సైబరాబాద్ పోలీసు అధికారులు సెక్యూరిటీని పంపలేదని, అలాగే ఎస్కార్ట్ కింద వెళ్లే 1+3 పోలీసు సిబ్బంది కూడా వెళ్లలేదని తెలిసింది. రేవంత్‌రెడ్డి గురువారం బయట కార్యక్రమాలు ఏవీ పెట్టుకోలేదని, ఇంట్లోనే ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు వివరించాయి.

అధికారం ఇచ్చినా ఏమీ చేయని
అసమర్థులు

కాంగ్రెస్ నేతలపై మంత్రి కేటీఆర్ ధ్వజం

ఆ పార్టీతో వెళ్తే కుక్క తోకను పట్టుకుని గోదావరి ఈదినట్లే

95 సీట్లతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు

తెల్లం వెంకట్రావు సహా పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

హైదరాబాద్ (వాయిస్ టుడే): 'రాష్ట్రంలో ఒక్కసారి అధికారం ఇవ్వండి అని కాంగ్రెస్ అడుగుతోంది. ఇప్పటి వరకు పది పదకొండు మార్లు అవకాశం ఇచ్చినా ఏమీ చేయలేని అసమర్థులు కాంగ్రెస్ నేతలు. వారు ఇప్పుడు ఆకాశం నుంచి ఊడిపడిన ట్లుగా వ్యవ హరిస్తూ, పేదల కోసం పనిచేసే కేసీఆర్‌ను తిడుతున్నారు. ఎవరి వల్ల మంచి జరుగుతుందో చూడండి. ఎవరైనా డబ్బులు ఇస్తే ఏం చేయాలో ఆలోచించుకుని ఓటు మాత్రం కేసీఆర్‌కు వేయండి'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో గురువారం మంత్రి సమక్షంలో కాంగ్రెస్ నేత డాక్టర్ తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా ఉన్న తెల్లం వెంకట్రావు, నెల రోజుల క్రితం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కాగా, గురువారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన



సిరిసిల్ల
ఈ సారి తారకమంత్రమే!

కేటీఆర్‌దే విజయం | **బలమైన అభ్యర్థులు లేని కాంగ్రెస్, బీజేపీ** | **గత కొన్ని రోజులుగా జిల్లాలో కేటీఆర్ విస్తృత పర్యటనలు**

రాష్ట్రంలో సిరిసిల్ల నియోజకవర్గం అంటే రాజకీయ వర్గాల్లో ఒక ప్రత్యేకత సంతరించుకున్న నియోజకవర్గం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమారుడు, డీ-ఫ్యాక్టో సీఎం, యువరాజు, జూనియర్ బాస్ ఇలా పార్టీ వర్గాలు రకరాలుగా పేర్లు పెట్టి పిలుచుకునే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం. అమెరికాలో ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి ఆదేశం మేరకు తెలంగాణ మలి దశ ఉద్యమం ప్రారంభం నుంచి బీఆర్ఎస్‌లో అన్నీ తానై వ్యవహరిస్తున్న కేటీఆర్.. 2009లో అసెంబ్లీలో అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి 2018 వరకు జరిగిన నాలుగు ఎన్నికల్లోనూ విజయ ధంకా మోగిస్తున్న కేటీఆర్.. ఈ సారి కూడా సిరిసిల్లలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం అనే నిశ్చితాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. - సిరిసిల్లపై వాయిస్ టుడే విశ్లేషణ..

అభివృద్ధి పనులే.. ఆశీస్సులు

బీఆర్ఎస్ అభ్యర్థిగా కేటీఆర్.. సిరిసిల్ల నియోజకవర్గంలో మళ్లీ గెలుస్తారనే ధీమా వెనుక.. నియోజకవర్గంలో ఆయన ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులే ప్రజల ఆశీస్సులు అందేలా చేస్తాయనే అభిప్రాయం వినిపిస్తోంది. నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు, అగ్రికల్చర్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్, వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం, నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం వంటి పలు పనులను కేటీఆర్ స్వీయ పర్యవేక్షణ లో పూర్తయ్యాయి. అంతేకాకుండా.. అపరెల్ పార్క్, వర్కర్ టు ఓనర్ స్కీం పనులు త్వరలో పూర్తి కానున్నాయి. దీంతోపాటు.. మెడికల్ కాలేజ్ సైతం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అదే విధంగా కేటీఆర్ తన సొంత ఖర్చులతో నేత కార్మికులకు ఉచిత ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇవన్నీ కూడా వచ్చే ఎన్నికల్లోనూ కేటీఆర్‌కే పట్టం కట్టేందుకు దోహదం చేస్తాయనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

సెస్ ఎన్నికల్లోనూ విజయభేరి

గత ఏడాది సిరిసిల్లలో నిర్వహించిన సిరిసిల్ల కోఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ (సెస్) ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ విజయభేరి మోగించింది. మొత్తం 15 డైరక్టర్ పదవులకుగాను 13 డైరక్టర్లు బీఆర్ఎస్ నుంచే గెలిచారు. ఈ విజయం వెనుక కూడా కేటీఆర్ తారక మంత్రం ఫలించిందని, ఆయన వ్యూహ, ప్రతి వ్యూహాలే పార్టీకి నియోజకవర్గంలో తిరుగులేని ఆధిపత్యాన్ని ఇస్తున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్.. సైలెంట్

రాష్ట్రం మొత్తంలో గ్రాఫ్ పెంచుకుంటూ.. జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం సిరిసిల్ల నియోజకవర్గం విషయంలో పూర్తి

పాపపు కాంగ్రెస్.. శాపపు బీజేపీ..
దీపంలాంటి కేసీఆర్

ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి

మంత్రి తన్నీరు హరీశ్‌రావు

ఇబ్రహీంపట్నం/అబ్దుల్లాపూర్‌మెట్/మహేశ్వరం(వాయిస్ టుడే): పాపపు కాంగ్రెస్ కావాలా? శాపపు బీజేపీ కావాలా? దీపం లాంటి కేసీఆర్.. బీఆర్ఎస్ కావాలా? ప్రజలే నిర్ణయించుకోవాలని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రూ.62.21 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం మంత్రి సబితా రెడ్డితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ మూడు గంటల కరెంట్ సరిపోతుం దని రేవంత్‌రెడ్డి అంటుంటే, వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టాలని బీజేపీ అంటోందని విమర్శించారు. సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తూ ఏటా మూడు పంటలు సాగు చేసుకోమంటున్నారని గుర్తు చేశారు.

వారిని నమ్మొద్దు: ఎన్నికలు రాగానే ఇది చేస్తాం..అది చేస్తామని చెప్పే నాయకులను నమ్మొద్దని మంత్రి హరీశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల మధ్యే ఉండే సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని కోరారు. వీఓఏలు, మెప్మా ఆర్పీల ఆటోమెటిక్ రెన్యూవల్, ఇన్సూరెన్స్, వేతన పెంపు సమస్యలను పది రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీ పూర్తికాగానే, మహిళలకు రావాల్సిన వడ్డీలేని

2 లో

'వేటు' తేలినట్టే?

బీఆర్ఎస్‌లో 20 మందికిపైగా సిట్టింగ్‌లకు నో టికెట్

ఇప్పటికే కేసీఆర్ సంకేతాలు

రెండు, మూడ్రోజుల్లో 80 మందికిపైగా పేర్లతో బీఆర్ఎస్ తొలి జాబితా!

స్థానిక కేడర్‌తో విభేదాలు, అవినీతి ఆరోపణలతో కొందరికి చెక్

రాజకీయ పరిస్థితులు, సర్దుబాట్లు, ఇతర అవకాశాలతో మరికొందరికి..

ఆ స్థానాల్లో కొత్తగా అవకాశం దక్కేవారికి ఇప్పటికే సమాచారం

ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన వారిలోనూ ఒకరిద్దరికి నో చాన్స్

హైదరాబాద్ (వాయిస్ టుడే): బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొందరిపై వేటు పడటం ఖరారైందా? సుమారు 20-25 మందికి ఈసారి టికెట్ దక్కనట్టేనా? దీనిపై ఆయా ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇప్పటికే సంకేతాలు ఇచ్చేశారా..?.. ఈ ప్రశ్నలకు బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు అవుననే సమాధానమే ఇస్తున్నాయి. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులపై సుదీర్ఘ కసరత్తు చేసిన కేసీఆర్.. జాబితాను దాదాపు ఖరారు చేశారని స్పష్టం చేస్తున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు అమెరికా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో.. రెండు మూడు రోజుల్లో సుమారు 80-90 మంది అభ్యర్థులతో బీఆర్ఎస్ తొలి జాబితాను విడుదల చేసే అవకాశం ఉందని చెప్తున్నాయి. గెలుపు గుర్రాలకు ప్రాధాన్యతనిస్తూ, ఆచితూచి అభ్యర్థుల ఎంపిక జరిగినట్టు వివరిస్తున్నాయి.

ఆ సంకేతాలతోనే భేటీలు!

20మందికిపైగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ దక్కదనే సంకేతాల నేపథ్యంలో.. ఉమ్మడి జిల్లాల వారీగా ఎవరెవరిపై వేటు పడుతుందన్నది బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ రేపుతోంది. తమకు అవకాశం దక్కదనే సంకేతాలు అందు కున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు.. చివరి ప్రయత్నంగా కేసీఆర్‌తోపాటు కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు తదితరు లను కలుస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థికి సహక రించి, గెలుపు కోసం పనిచేయాలని.. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తే భవిష్యత్తులో ఇతర అవకాశాలు ఇస్తామని కీలక నేతలు నచ్చజెప్తున్నట్టు సమాచారం. పోటీ అవకాశం దక్కని ఎమ్మెల్యేలను బుజ్జగించడం, సర్దుబాట్లు, ఇతర నష్ట నివారణ చర్యలపైనా కీలక నేతలకు కేసీఆర్ ఆదేశించినట్టు తెలిసింది. ఇక కొందరు సిట్టింగ్

- మిగతా 2వ పేజీలో

నన్ను కాదని.. నిన్నమొన్న వచ్చిన వారికి టికెట్లా?

కాంగ్రెస్ తీరుపై నాగం అసహనం

పంజగుట్ట: 'రాష్ట్ర రాజకీయాల్లో ఎంతో సీనియర్‌ను.. అనుభవం ఉన్న వాడిని. కాంగ్రెస్ పార్టీని ఎన్నో సంవత్సరాలుగా నాగర్‌కర్నూల్‌లో కాపాడుకుంటూ వస్తున్నా. నన్ను కాదని నిన్న, మొన్న వచ్చిన వారికి టికెట్ ఎలా ఇస్తారు?'అని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి ప్రశ్నించారు. పార్టీ వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కేవలం ఒక వ్యక్తి పార్టీలోకి వస్తే ఏదో జరిగిపోతుందని ప్రచారం చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్‌లో జగదీశ్వర్‌రావు పార్టీని కాపాడుతుంటే

- మిగతా 2వ పేజీలో

అభివృద్ధి పేరిట పేదల
భూముల అమ్మకం

ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నిర్మల్: అభివృద్ధి, జోన్ల మార్పు, మాస్టర్‌ప్లాన్‌ల పేరిట పేదల భూములను లాక్కుంటూ ఓ పథకం ప్రకారం ఆ భూములను సీఎం కేసీఆర్ బినామీలకు కట్టబెడుతున్నారని బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత భూముల మీద ఎలా డబ్బులు సంపాదించవచ్చో ఆలోచన చేసి సీఎం కేసీఆర్ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారారని ఆరోపించారు. నిర్మల్ మాస్టర్‌ప్లాన్‌ను రద్దుచేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు ఈటల గురువారం సంఘీభావం

2 లో

సీపీఐకి మునుగోడు.. సీపీఎంకు భద్రాచలం!

పొత్తులో ఈ రెండు సీట్లే ఇచ్చే యోచనలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

చెరో ఎమ్మెల్సీ కూడా కనీసం చెరో మూడు సీట్లు ఇవ్వాలంటున్న వామపక్షాలు

తమను తక్కువగా అంచనా వేస్తే బీఆర్ఎస్‌కే నష్టమంటున్ననేతలు

హైదరాబాద్ (వాయిస్ టుడే): ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చెరో అసెంబ్లీ సీటు మాత్రమే ఇవ్వాలని బీఆర్ఎస్ యోచిస్తున్నట్టు సమాచారం. సీపీఐకి మునుగోడు, సీపీఎంకు భద్రాచలం అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని.. మిగతా అన్నిచోట్లా మద్దతు కోరాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలి సింది. బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసిన సీఎం కేసీఆర్.. రెండు అసెంబ్లీ సీట్లతోపాటు అదనం గా చెరో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని భావిస్తున్నట్టు సమాచారం.

మూడు చొప్పున ఇవ్వాలని..

సీపీఐ, సీపీఎం పార్టీలు తొలుత చెరో 10 అసెంబ్లీ స్థానాలు అడగాలని, చివరికి చెరో ఐదు స్థానాలపై



పట్టుబట్టాలని భావించాయి. ప్రస్తుత పరిస్థితుల మేరకు మూడు సీట్ల చొప్పున అయినా అడగాలని సీపీఐ, సీపీఎం నిర్ణయానికి వచ్చాయి. సీపీఎంకు పాలేరు లేదా ఖమ్మం, భద్రాచలం, మిర్యాలగూడ.. సీపీఐకి కొత్తగూడెం, హుస్నాబాద్, మునుగోడు స్థానాలు అడిగాయి. కానీ చెరో సీటు మాత్రమే ఇచ్చే యోచనలో

- 2లో

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బల ప్రదర్శన

నియోజకవర్గంలోని 8 మండలాల్లో స్థానిక నేతలతో ర్యాలీలు

తర్వాత హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో సమావేశం

పలువురు మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు మద్దతు ప్రకటిస్తూ తీర్మానం

కుట్రలు నాకు కొత్తేమీ కాదు..

అధినేత కేసీఆర్‌పై నాకు నమ్మకముంది: ముత్తిరెడ్డి

2 లో

అధికారం ఇచ్చినా ఏమీ చేయని అసమర్థులు

(మొదటి పేజీ తరువాయి)

వెంకట్రావుకు, మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతో వెళ్లడం అంటే కుక్కతోకను పట్టుకుని గోదావరి ఈదినట్లే అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'బీఆర్ఎస్ పార్టీకి మహారాష్ట్రలో అపార ఆదరణ లభిస్తోంది. రోజుకో పార్టీ విలీనంతో జాతీయ స్థాయిలో కేసీఆర్ శక్తిమంతమైన నేతగా ఎదుగుతున్నారు. బీఆర్ఎస్‌కు జాతీయ స్థాయిలో పునాది పడాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో 90 నుంచి 95 సీట్లు ఇవ్వడం ద్వారా మన నాయకుడికి కొత్త శక్తి, ఉత్సాహం ఇవ్వాలి. ఇక్కడి తీర్పు మహారాష్ట్రలో ప్రతిధ్వనించేలా మీ నిర్ణయం ఉండాలి. రేపటి రోజున కేంద్రంలో మనం లేకుండా ఎవరూ ప్రధాన మంత్రి అయ్యే పరిస్థితి ఉండదు. రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాలు గెలిచేలా మద్దతు ఇవ్వండి'అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

జల్ జంగల్ జమీన్ నినాదంతో ముందుకు

గిరిజన పోరాట యోధుడు కొమురం భీం కోరుకున్న జల్ జంగల్ జమీన్ నినాదం స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ కోటి ఎకరాల మాగాణంగా కేసీఆర్‌తోనే సాధ్యమైందని, పొరుగున ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో మిషన్ భగీరథ, పోడు భూములకు పట్టాలు, రైతుబీమా, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు, నక్సలైట్లు గతంలో చెప్పిన సమ సమాజ స్థాపన ప్రస్తుతం తెలంగాణలో జరుగుతోందని, పెరుగుతున్న సంపదతో పట్టణాలు, పల్లెల మధ్య అంతరం తగ్గుతోందని పేర్కొన్నారు. 60 ఏళ్లు అధికారంలో ఉన్నా, రూ.200 పింఛన్ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు రూ.4 వేలు ఇస్తామని చెపుతోందని, అయితే కాంగ్రెస్ నాయకులు రూ.40 వేలు ఇచ్చినా ప్రజలు నమ్మబోరని కేటీఆర్ అన్నారు. యాదాద్రి ఆలయ స్థాయిలో భద్రాచలం ఆలయా న్ని అభివృద్ధి చేస్తామని, భద్రాచలానికి వరద ముప్పును తప్పించేందుకు కరకట్ట నిర్మిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని నాయకులు ఇప్పుడు తెలంగాణ అమరవీరులు, ఉద్యమం గురించి మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని మంత్రి పువ్వాడ అజయ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీలు తాతా మధు, మధుసూదనాచారి, ఎంపీలు మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఇల్లందు, కొత్తగూడెం, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరారు.

పాపపు కాంగ్రెస్.. శాపపు బీజేపీ.. దీపంలాంటి కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

రుణాలను చెల్లిస్తామన్నారు. మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ. కేసీఆర్ నాయకత్వంలో అన్నిరంగాల్లో సమగ్రాభివృద్ధి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, పార్టీ నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి: తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకా లు, అభివృద్ధిని కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాపీ కొడుతోందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మహేశ్వరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రానికి రావాల్సిన రూ.35 వేల కోట్ల నిధులు మోదీ సర్కార్ ఎందుకు నిలిపేసిందో..? కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నన్ను కాదని.. నిన్నమొన్న వచ్చిన వారికి టికెట్లా?

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలోకి కొత్తగా వచ్చిన జూపల్లి కృష్ణారావు... కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, గద్వాల సీట్లు తన వారికే కావాలంటున్నాడని, ఆయన అంత పెద్ద నాయకుడు ఎప్పుడయ్యాడో అర్థం కావడంలేదన్నారు. ఇన్ని సంవత్సరాలుగా పార్టీని కాపాడుకుంటూ కేడర్‌కు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉండి, ఏ ఎన్నికలు వచ్చినా ముందుండి పార్టీని నడిపిన మేము ఏం కావాలి? ఆయన గెలిచిన తర్వాత ఇక్కడే పార్టీలోనే ఉంటారన్న నమ్మకం ఉందా..ఆ గ్యారెంటీ ఎవరిస్తారని నాగం ప్రశ్నించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి...

కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. 48 వేల కోట్ల అవినీతి జరిగిందని నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. కాగ్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాల్సి ఉండగా సీఎం కేసీఆర్ దాన్ని పక్కన పెట్టేశారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరూ, ప్రతి పార్టీ అవినీతి గురించి మాట్లాడుతోందని, అయితే ఎవరూ ప్రశ్నించడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ఎంపీలు, టీపీసీసీ అధ్యక్షుడు దీనిపై తాడోపేడో తేల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఏసీబీ డీజీని కలసి ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

అభివృద్ధి పేరిట పేదల భూముల అమ్మకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లా డుతూ.. హైదరాబాద్ చుట్టూ పేదలకు ఇచ్చిన 5,800 ఎకరాలు కేసీఆర్ లాక్కున్నారని తెలిపారు. బడంగ్‌పేటలో ఏళ్ల క్రితం ఇచ్చిన 24 ఎకరాల భూమిని గుంజుకున్నారని, ఇక్కడ ఒక్కో ఎకరం రూ.20 కోట్ల విలువ చేస్తుందని చెప్పారు. నిర్మల్‌లో కూడా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అనుచరులు అతి తక్కువ ధరకు ఇండస్ట్రియల్ జోన్‌లో భూములు కొనుగోలు చేశారని, వారి చేతుల్లోకి వచ్చిన తర్వాత ఆ ప్రాంతాన్ని రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్‌గా మార్చు కున్నారని ధ్వజమెత్తారు.

సీపీఐకి మునుగోడు.. సీపీఎంకు భద్రాచలం!

బీఆర్ఎస్ ఉండటంతో.. అధికారిక చర్చల్లో సీపీఐ, సీపీఎం నేతలు ఎలా వ్యవహరిస్తారన్నది ఉత్కంఠగా మారింది. భద్రాచలం, మునుగోడు స్థానాలు మాత్రమే ఇస్తే.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇద్దరూ పోటీకి దూరంగా ఉండాల్సి వస్తుందని అంటున్నారు.

గెలిచే సత్తా లేకున్నా.. ఓడించే దమ్ముంది!

బీజేపీ ప్రధాన శత్రువుగా, కేంద్రం, రాష్ట్రంలో బీజేపీని ఓడించే సత్తా ఉన్న పార్టీతో కలసి ముందుకు సాగాలన్నది సీపీఐ, సీపీఎం పార్టీల ప్రధాన వైఖరి. ఈ క్రమంలోనే గతేడాది మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీపీఐ, సీపీఎం మద్దతు ఇచ్చాయి. కలసి ప్రచారం చేశాయి. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే రకంగా ముందుకు సాగాలని ఆ సమయంలో మూడు పార్టీలు సూత్రప్రాయంగా నిర్ణయించాయి. కానీ ఎన్నికల్లో పొత్తు అంటే అసెంబ్లీ సీట్లు ఇవ్వకుండా, ఎమ్మెల్సీలు ఇస్తామంటూ బీఆర్ఎస్ నేతలు కొందరు పేర్కొనడంపై సీపీఐ, సీపీఎంలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తమతో పొత్తు పెట్టుకోవడం వల్లే మునుగోడులో బీఆర్ఎస్ గట్టెక్కిందని.. తమకు ఒంటరిగా పోటీచేసి గెలిచే సత్తా లేకున్నా, విడిగా పోటీచేసి బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టే దమ్ము ఉందని వామపక్షాల నేతలు పేర్కొంటున్నారు. తమకు రాష్ట్రంలోని సుమారు 50 నియోజకవర్గాల్లో గణనీయంగా ఓటు బ్యాంకు ఉందని, మిగతాచోట్ల కూడా కొంతమేర ఓట్లున్నాయని అంటున్నారు. తమను తక్కువగా అంచనా వేస్తే బీఆర్ఎస్‌కే నష్టమని.. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి కావాలన్నా, బీజేపీకి చెక్ పెట్టాలన్నా గౌరవప్రదమైన సీట్లు ఇవ్వాల్సిందేనని ఓ సీనియర్ నేత వ్యాఖ్యానించారు. ఇక ఎక్కడా సీపీఐ, సీపీఎం వేర్వేరుగా పోటీ చేయొద్దని, ఒకరిపై ఒకరు పోటీకి నిలపొద్దని ఆ రెండు పార్టీలు గతంలోనే ఒక నిర్ణయానికి వచ్చాయి. ప్రస్తుతం ఈ ఐక్యతను ప్రదర్శించడం ద్వారా సీట్ల విషయంలో బీఆర్ఎస్‌పై ఒత్తిడి తేవొచ్చని వామపక్షాల నేతలు భావిస్తున్నారు.

ఈ సారీ.. 'తారక' మంత్రమే!

(మొదటి పేజీ తరువాయి)

భిన్నమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. కేటీఆర్‌పై ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా, మరో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన కె.కె. మహేందర్ రెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదు. దీంతో.. పీసీసీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. అయితే.. కేటీఆర్‌దే గెలుపు అనే సర్వేల విశ్లేషణలతో మహేందర్ రెడ్డి నిర్లిప్తతకు లోనవుతున్నారని తెలుస్తోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. హాత్ సే హాత్ యాత్రలో భాగంగా సిరిసిల్లలో బహిరంగ సభలో కేటీఆర్, కేసీఆర్‌లపై విమర్శలు గుప్పించినప్పటికీ.. వాటిని ప్రజలు పెద్దగా పట్టించుకోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పెండింగ్ పనులపై కాంగ్రెస్ దృష్టి

మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గంలో పెండింగ్ పనులు, స్కీమ్‌లపై దృష్టి పెట్టి వాటిని ప్రభుత్వ వైఫల్యాలుగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు నియోజవకర్గంలో తొమ్మిదో ప్యాకేజ్ పనులు పూర్తి కాకపోవడం, నేతన్నలకు మార్కెట్ సదుపాయం లేకపోవడం, బీడీ కార్మికులకు కేంద్రం హామీ ఇచ్చిన ఆస్పత్రి పనులు జాడ లేకపోవడం వంటి వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టింది. అంతేకాకుండా.. చేనేత కార్మికులకు ఏడాది మొత్తం పని కల్పించే విధానాలను అమలు చేస్తామని, అదే విధంగా కుటీర మగ్గాలకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చే దిశగాగానూ కాంగ్రెస్ నేతలు యోచిస్తున్నట్లు సమాచారం. ఇలా పెండింగ్ పనులు, కొత్త హామీలతో ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది.

బీజేపీ.. నేతలు కరవు

కరీంనగర్‌లోని ఇతర నియోజకవర్గాల్లో మాదిరిగానే.. ఈ నియోజకవర్గంలో బీజేపీకి అభ్యర్థులు కరువయ్యారు. కటకం మృత్యుంజయరావు, రెడ్డిబోయిన గోపి, రమాకాంత్ రావు వంటి వారు టికెట్ ఆశిస్తున్నారు. అయితే.. నియోజకవర్గంలో తమ బలం అంతగా లేదని భావిస్తున్న బీజేపీ పెద్దలు.. కనీసం గౌరవప్రదమైన ఓట్లు పొందేందుకు కృషి చేస్తోంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న చేనేత ఓటర్లను తమవైపు తిప్పుకునేలా అదే సామాజిక వర్గానికి చెందిన లగిశెట్టి శ్రీనుకు టికెట్ ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

మెజారిటీపైనే.. చర్చ:

ఇదిలా ఉంటే.. నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అధికార బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా ఈ నియోజవర్గంపై ఆశలు వదులుకున్న రీతిలోనే వ్యవహరిస్తున్నారు. దీంతో.. ఈ సారి కేటీఆర్‌కు వచ్చే మెజారిటీ ఎంత అనేదే ఇక్కడ ప్రధాన అంశంగా మారుతోంది. మొట్టమొదటసారి 2009లో కేవలం 171 ఓట్లతో గెలిచిన కేటీఆర్ ఆ తర్వాత ఆ మెజారిటీని పెంచుకుంటున్నారు. 2010 ఉప ఎన్నికల్లో 68,220 ఓట్ల మెజారిటీ, 2014లో 53,004 ఓట్ల మెజారిటీ, 2018లో ఏకంగా 51% ఓట్లతో 89,009 ఓట్ల మెజారిటీ వచ్చింది. దీంతో.. ఈ సారి ఎన్ని ఓట్ల మెజారిటీతో గెలుస్తారు అనేదే ఆసక్తికరంగా మారింది.

బీసీ ఓటర్లదే నిర్ణయం

నియోజకవర్గంలో నిర్ణయాత్మకంగా మారుతున్న ఓటర్ల విషయంలో బీసీ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. మొత్తం 2.10 లక్షల ఓటర్లు ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో చేనేతలు దాదాపు 26 వేలు ఉంటారని అంచనా. వీరితోపాటు గౌడ సామాజిక వర్గం ఓటర్లు 25 వేల వరకు ఉంటారు. వీరితో పాటు ముదిరాజ్, మున్నూరు కాపు వర్గాల ఓటర్ల కూడా 60 వేలకుపైగా ఉంటారని తెలుస్తోంది. అయితే.. ఎన్నికల్లో నేతల ఓట్లు మెజారిటీని పొందడంలో కీలకంగా మారడంతో అన్ని పార్టీల వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తుండడం గమనార్హం. కేటీఆర్ మెజారిటీని గతం కంటే కొంత తగ్గించినా చాలనే ధోరణి ఇతర పార్టీల్లో కనిపిస్తోందనే వ్యాఖ్యలు సైతం వినిపిస్తుండడం గమనార్హం.

మొత్తంగా చూస్తే.. సిరిసిల్లలో విజయం బీఆర్ఎస్‌దే అనే విషయం సుస్పష్టంగా వినిపిస్తున్న నేపథ్యంలో.. కాంగ్రెస్, బీజేపీలు తమ ఉనికిని, ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు వ్యూహాలు పన్నుతున్నాయి.

సిరిసిల్ల నియోజకవర్గం ముఖ్యాంశాలు

మొత్తం ఓటర్లు: 2,10,000

చేనేత ఓటర్లు: దాదాపు 26 వేలు

ఎన్నికల్లో కీలకంగా చేనేత ఓట్లు

తర్వాత స్థానంలో గౌడ, ముదిరాజ్, మున్నూరు కాపు ఓట్లు

'వేటు' తేలినట్టే?

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు తమకు టికెట్ నిరాకరణపై ఎలాంటి సమాచారం లేదని చెప్తున్నారు. ఇదే సమయంలో క్షేత్రస్థాయిలో తమ ప్రధాన అనుచరులు, కేడర్‌తో భేటీలు జరుపుతూ బలప్రదర్శన ద్వారా అధిష్టానంపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు వేటుపడే సిట్టింగ్‌ల స్థానంలో అవకాశం దక్కిందనే సంకేతాలు అందుకున్న నేతలు.. ఆయా నియోజకవర్గాల్లో తమ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. సిట్టింగ్‌ల అనుచరులు, క్షేత్రస్థాయి శ్రేణులతో భేటీ అవుతూ తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు.

వేటు వెనుక కారణాలెన్నో..

గెలుపు అవకాశాలు, ఆరోపణలు, సామాజికవర్గ సమీకరణాలు, వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలు, 2018లో కాంగ్రెస్, టీడీపీల నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరినవారు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు (చెన్నూరు), బాబూమోహన్ (ఆందోల్), మల్కాజిగిరి (కనకారెడ్డి), ఎం.సుధీర్‌రెడ్డి (మేడ్చల్), కొండా సురేఖ (వరంగల్ తూర్పు), సంజీవరావు (వికారాబాద్), బొడిగె శోభ (చొప్పదండి)లకు కేసీఆర్ టికెట్లు నిరాకరించారు. ఈ నిర్ణయం వెనుక వారి పనితీరుతోపాటు నియోజకవర్గ పరిధిలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు కీలకంగా మారినట్టు సమాచారం. కొన్నిచోట్ల ఎమ్మెల్యేల పట్ల ఎలాంటి ప్రతికూలతలు లేకున్నా.. ప్రత్యర్థి పార్టీల ఎత్తుగడలు, బలాన్ని దృష్టిలో పెట్టుకుని అభ్యర్థి మార్పునకు కేసీఆర్ మొగ్గు చూపినట్లు తెలిసింది. స్థానిక కేడర్‌తో విభేదాలు, అవినీతి, బంధుప్రీతి తదితరాలతో పార్టీకి జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని కొందరిని పక్కన పెట్టాలని నిర్ణయించారు. 2018 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నుంచి 12 మంది, టీడీపీ నుంచి ఇద్దరితోపాటు మరో స్వతంత్ర ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మళ్లీ టికెట్ ఇస్తామని కేసీఆర్ భరోసా ఇచ్చినా.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వారిలో ఒకరిద్దరికి టికెట్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని బీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి.

కొత్తగా ఎవరు?.. మారేదెవరు?

కోరుట్లలో సిట్టింగ్ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు బదులుగా ఆయన కుమారుడు డాక్టర్ సంజయ్‌కు టికెట్ ఇవ్వొచ్చనే అంచనా ఉంది. దీనితోపాటు కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పల్లా రాజేశ్వర్‌రెడ్డి (జనగామ), లక్ష్మీకాంతరావు (వేములవాడ), సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్), బండారి లక్ష్మారెడ్డి (ఉప్పల్), బానోత్ మదన్‌లాల్ (వైరా)లకు కూడా కేసీఆర్ సానుకూల సంకేతాలు ఇచ్చినట్టు తెలిసింది. ఇక మంత్రులు కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి), తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్), మల్లారెడ్డి (మేడ్చల్)లను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయించాలని సీఎం భావిస్తే.. ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో కొత్త పేర్లు తెరమీదకు వచ్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి.

- కమ్యూనిస్టులతో పొత్తు కుదరితే మునుగోడు (సీపీఐ), భద్రాచలం (సీపీఎం) వారికి కేటాయించవచ్చని.. తాండూరు, మానకొండూరు, పెద్దపల్లి, కామారెడ్డి తదితర నియోజకవర్గాలపై మలి జాబితాలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

టికెట్లు దక్కవంటూ ప్రచారం జరుగుతున్న సిట్టింగులు, సీనియర్లు? (ఉమ్మడి జిల్లాల వారీగా)

ఆదిలాబాద్: రేఖా నాయక్ (ఖానాపూర్), దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి)

కరీంనగర్: సుంకే రవిశంకర్ (చొప్పదండి), సీహెచ్ రమేశ్ (వేములవాడ), పుట్ట మధు (మంథని), కోరుకంటి చందర్ (రామగుండం), డాక్టర్ సంజయ్ (జగిత్యాల)

మెదక్: చిలుముల మదన్‌రెడ్డి (నర్సాపూర్), కె.మాణిక్‌రావు (జహీరాబాద్)

రంగారెడ్డి: బేతి సుభాష్‌రెడ్డి (ఉప్పల్)

హైదరాబాద్: కాలేరు వెంకటేశ్ (అంబర్‌పేట), ముఠా గోపాల్ (ముషీరాబాద్)

మహబూబ్‌నగర్: జైపాల్ యాదవ్ (కల్వకుర్తి)

నల్లగొండ: నోముల భగత్ (నాగార్జునసాగర్), బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ), కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి (మునుగోడు)

వరంగల్: తాటికొండ రాజయ్య (స్టేషన్ ఘన్‌పూర్), ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి (జనగామ), నన్నపునేని నరేందర్ (వరంగల్ తూర్పు)

కుక్కను అదుపులో ఉంచమన్నారని.. కుక్కను ఉసిగొలిపిన

ఎస్సీఎఫ్ అధికారి భార్య మహిళకు తీవ్ర గాయాలు

పటాన్‌చెరు టౌన్: ఎస్సీఎఫ్ అధికారి భార్య.. ఓ మహిళపైకి కుక్కను ఉసిగొల్పుడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన బాధితురాలి కథనం ప్రకారం.. అమీన్‌పూర్ పయిధిలోని బీరంగూడ మల్లారెడ్డి ఎన్‌క్లేవ్‌లో రాజస్తాన్‌కు చెందిన ప్రకాశ్, వీణ కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారు. పక్కింట్లో ఓ ఎస్సీఎఫ్ అధికారి కుటుంబం కూడా ఉంటోంది. దంపతులు తమ కుక్కను బయటుకు తీసుకొచ్చి ప్రకాశ్ ఇంటి ఎదుట మల, మూత్ర విసర్జన చేయించేవారు. చెత్తాచెదారాలు పడేసేవారు. దీనిపై వీణ.. ఎస్సీఎఫ్ అధికారి భార్యను నిలదీస్తే.. మీరు అద్దెకు ఉంటున్నారు.. సొంత ఇంటిలా మాట్లాడవద్దని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చింది. ఈనెల 14న అదే పరిస్థితి ఎదురువడంతో.. మరోసారి ఇలా చేయొద్దని వీణ చెబుతుండగా.. ఎస్సీఎఫ్ అధికారి భార్య కుక్క బెల్టు వదిలేసింది. దీంతో అది వీణను కరవ డంతో తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై ఈనెల 16న బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి బల ప్రదర్శన

జనగామ /కుషాయిగూడ (హైదరాబాద్): నియోజకవర్గంలో అసమ్మతి నేపథ్యంలో జనగామ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బల ప్రదర్శనకు దిగారు. నియోజకవర్గంలో స్థానిక పార్టీ శ్రేణులతో ర్యాలీలు, సమావేశాలు జరపడంతోపాటు హైదరాబాద్‌లోనూ భేటీ అయ్యారు. స్థానిక నాయకత్వం తన వెంటే ఉందని చాటుకునే ప్రయత్నం చేశారు. బుధవారం హైదరాబాద్ బేగంపేటలోని ఓ హోటల్‌లో అసమ్మతి వర్గం సమావేశం కావడం, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అక్కడికి వెళ్లడంతో వాగ్వాదం జరగడం తెలిసిందే. ఎమ్మెల్సీ పల్లా రాజే శ్వర్‌రెడ్డి ఈ అసమ్మతిని రాజేస్తున్నాడని ముత్తిరెడ్డి ఆరోపించారు కూడా. ఈ క్రమంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు తనతోనే ఉన్నాయనేలా గురువారం బల ప్రదర్శనకు దిగారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల పరిధిలో భారీ ర్యాలీలు నిర్వహించడంతోపాటు ఏకకాలంలో మీడియా సమావేశాలు పెట్టి స్థానిక నేతలతో తనకు మద్దతు ప్రకటించేలా చేశారు. తర్వాత వారందరితో హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో ఉన్న నోమా ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. దీనికి హాజరైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సెలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర నేతలు తమ మద్దతు ముత్తిరెడ్డికే ఉంటుందని ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీలన్నీ ముత్తిరెడ్డికి మద్దతు ఇస్తున్నట్టుగా చేసిన తీర్మానాల పత్రాలను ముత్తిరెడ్డికి అందజేశారు.

కావాలని అభాసుపాలు చేస్తున్నారు: ముత్తిరెడ్డి

తనపై కుట్రలు కొత్తేమీ కాదని.. ఇంతకుముందు 2014లో, 2018లోనూ కుట్రలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. తానేమిటో తెలిసిన సీఎం కేసీఆర్ రెండుసార్లు తనకే టికెట్ ఇచ్చారని.. నియోజకవర్గ ప్రజలు గెలిపించారని చెప్పారు. మల్లాపూర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. "నాటి కుట్రల పాచికలు పారకపోవడంతో తాజాగా కుటుంబ కలహాల బూ చితో నన్ను అభాసుపాలు చేసేందుకు, వివాదా స్పదుడిగా చూపేందుకు ప్రయత్నిస్తున్నారు. నాకు అధినేత కేసీఆర్‌పై నమ్మకముంది. ఉద్యమ నాయకుడిగా, పార్టీ సైనికుడిగా నాకు గుర్తింపునిస్తూనే వచ్చారు. భవిష్యత్తులో కూడా నాకు ఆయన ఆశీస్సులు ఉంటాయి. ఈ సమావేశానికి సంబంధించిన అంతర్యాన్ని, నిర్ణయాలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా.." అని తెలిపారు.

ఆర్టీసీ బిల్లును రాష్ట్రపతికి పంపలేదు

స్పష్టం చేసిన రాజ్‌భవన్.. న్యాయశాఖ కార్యదర్శి అభిప్రాయం కోసం మాత్రమే..

న్యాయశాఖ కార్యదర్శి సిఫారసుల మేరకు తదుపరి నిర్ణయాలు

హైదరాబాద్: టీఎస్ ఆర్టీసీ బిల్లు-2023ను ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ నిర్ణయించినట్టు ప్రసారమాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని రాజ్‌భవన్ ఖండించింది. ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగు ల విలీనానికిగాను ఈ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విషయం తెలిసిందే. అయితే శాసనసభ కార్యదర్శి నుంచి అందిన ఆర్టీసీ బిల్లుసహా ఇతర అన్ని బిల్లులను రాష్ట్రప్రభుత్వ నియమావళి, సచివాలయ మార్గదర్శకాల ప్రకా రం రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి అభిప్రాయం కోసం పంపించినట్టు రాజ్‌భవన్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇలా పంపించడం ఎప్పుడూ జరిగేదేనని, కొత్త విషయంకాదని స్పష్టం చేసింది. ఆర్టీసీ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టేందుకు అనుమతిస్తూ గవర్నర్ తమిళి సై ఆర్టీసీ సంస్థ, ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్ష ణకు 10 సిఫారసులు చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఇదే తరహాలోనే గతంలో నాలుగు బిల్లు లను పలు సూచనలతో గవర్నర్ ప్రభుత్వానికి తిప్పి పంపించగా, శాసనసభలో రెండోసారి ప్రభుత్వం ఆమోదించి మళ్లీ గవర్నర్‌కు తిరిగి పంపిన విషయాన్ని ప్రస్తావించింది. ఈ బిల్లుల విష యంలో గతంలో చేసిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నారా? లేదా? అన్న అంశాన్ని గవ ర్నర్ నిర్ధారించుకోవాలనుకుంటున్నారని పేర్కొంది. న్యాయశాఖ కార్యదర్శి సిఫారసుల ఆధారంగా ఆర్టీసీ బిల్లుసహా ఇతర బిల్లులపై గవర్నర్ తదు పరి నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేసింది. అవాస్తవ ప్రచారాలను నమ్మరాదని ఉద్యోగుల తోపాటు ప్రజలకు రాజ్‌భవన్ విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో ప్రధాని ఆవాజ్ యోజన పథకాన్ని ఎందుకు అమలు చేయడంలేదు?

జేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి, ఆగష్టు 17(వాయిస్ టుడే): అర్హులకు డబల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలి: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అర్హులైన పేదలకు డబల్ బెడ్రూమ్ ఇల్లును వెంటనే కేటాయించాలని బిజెపి కూకట్ పల్లి నియోజకవర్గ ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పేదరికాన్ని, పేద ప్రజల అవసరాలను అడ్డుపెట్టుకుని మోసం చేస్తోందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో డిప్ లో వేసి కొన్ని చోట్ల బీఆర్ఎస్ కార్యకర్తలకే డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేయడమే తప్ప అర్హులకు అందించడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కేసీఆర్ కి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, సామాన్యుల సొంతింటి కల నెరవేరేందుకు ఆర్థిక సాయం అందించే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అంతటా అమలు చేస్తుందని తెలిపారు. 2015 నుంచి కేంద్రం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ స్కీమ్ అమలు చేస్తూ వస్తోందని, డిసెంబర్ 2022 నాటికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ స్కీమ్ ద్వారా 120.45 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మంజూరు చేసిన ఇళ్లలో 107.3 లక్షల ఇళ్లు అంటే దాదాపు 89 శాతం ఇళ్లకు పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. ఇప్పటికే 67.1 లక్షల ఇళ్లు నిర్మాణ పూర్తయి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు వాటిని అందించామని చెప్పారు. జులై 24, 2023 నాటి లెక్కల ప్రకారం చూస్తే 112.25 లక్షల ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయని కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే మొదటగా అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ కార్పొరేటర్ కొడిచేర్ల మహేందర్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రితంరెడ్డి, నియోజకవర్గంలోని రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, వివిధ మోర్చల నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

లక్షా..... భిక్షా.....

పటాన్చెరు (వాయిస్ టుడే): బీసీలకు ఇచ్చే లక్ష లో కూడా వివక్ష ఎందుకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్చెరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బందు ఇస్తామంటూ బీసీ లపై వివక్ష ఎందుకు చూపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని పేదలకు ఆశ చూపి అందుకు కేవలం 3 రోజుల గడువు ఇచ్చారు కానీ దరఖాస్తు కొరకు సంబంధిత సర్టిఫికెట్లను ఇవ్వడానికి నేలలు గుడుస్తున్నాయి మరీ ఏ విధంగా వారు దరఖాస్తు చేసుకోవాలో మీరే తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో చిన్న చిన్న కరెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికీ నేలలు సమయం గడుస్తున్న సమస్య పరిష్కారం కాదు ఇంక సర్టిఫికెట్లను ఎలా ఇస్తారు. బీసీ బందు అర్హులైన బీసీ లోని అన్ని వర్గాలకు చెందిన వారికి అందించాలని ఇచ్చే లక్ష రూపాయలు కూడా షరతులు లేకుండా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూంలు ఇస్తామంటూ బీఆర్ఎస్ నాయకులు అనుచరులు దరఖాస్తులు సేకరించి ఆశ చూపించి వారిని మోసం చేయడం సరికాదని ఆయన అన్నారు.

కేసీఆర్ ప్రభుత్వ పాలనలో పేదరికానికి కూడా కులం ఉంటుందని పేదల పట్ల అవహేళనగా మాట్లాడటం వివక్ష చూపడం కేసీఆర్ కే సొంతం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా బీసీ బందు బీసీల లోని అన్ని వర్గాల పేదలకు వివక్ష లేకుండా కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, పటాన్ చేరు పట్టణ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, పటాన్ చేరు మండల అధ్యక్షుడు కావళి వీరేశం, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సుజాత, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బిజేవైయం పటాన్ చేరు అసెంబ్లీ కన్వీనర్ రాజ్ గోపాల్ యాదవ్, మరియు యస్.ఆర్.కే యువసేన సభ్యులు శకిల్, దుర్గా సాయి,నవీన్, నరేశ్, రఘు రాం, తదితరులు పాల్గొన్నారు.ద

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకే కేటాయించాలని ఎమ్మార్వోకు వినతి

బీజేపీ కార్యవర్గ సభ్యులు చరణ్ చౌదరి

కూకట్ పల్లి: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతరత్రా అనేక పథకాలను అర్హులైన ప్రజలకు ఇవ్వకుండా తమ సొంత బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తూ, పేద ప్రజలను మోసం చేస్తున్నారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్త పథకాలను ప్రకటిస్తూ, ప్రజలను పీడిస్తున్నందున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం బాలానగర్ మండల రెవెన్యూ కార్యాలయం వద్ద అర్హులైన ప్రజలందరికీ తక్షణమే పథకాలు ఇవ్వాలని బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. బీజేపి జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ నాయకులతో కలిసి ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సూర్యారావు, వడ్డేవల్లి, శరణ్ చౌదరి, మాజీ కార్పొరేటర్ కృష్ణా గౌడ్, డివిజన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో ఫతేనగర్ డివిజన్‌ను అభివృద్ధి పరచాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్పల్లి: ఆగష్టు 17(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజక వర్గంలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫతే నగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో గురువారం 14 వ రోజు పాదయాత్ర నిర్వహించారు. బస్తీలలో పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో డివిజన్ లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధికి ఎక్కడా నిధులు కొరత లేకుండా చూస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్డు, జవహర్ నగర్ కాలనీ, తెనుగు బస్తీ, హరిజనబస్తీ, నేతాజీ కాలనీ, సర్దార్ పటేల్ నగర్, ఆల్విన్ సొసైటీ లలో పాదయాత్రలో ఎదురైన సమస్యలను సత్వరమే అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారం చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, జలమండలి, రెవెన్యూ, విద్యుత్ అధికారులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయంలో తొలి శ్రావణమాసం పూజలు నివహించిన జర్నలిస్టులు

కూకట్ పల్లిబీ ఆగష్టు 17(వాయిస్ టుడే) శ్రావణమాసం మొదటి గురువారం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్ లో ఉన్న సాయిబాబా ఆలయంలో కూకట్ పల్లి సూర్య జోన్ ఇంచార్జ్ నాగరాజు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయం నిర్వాహకులు సురభి రమేష్ రావు నాగరాజును శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ప్రవీణ్ కుమార్, నాయకులు బలుగూరి రంగారావు, శ్రీహరి యాదవ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

కూకట్పల్లి, ఆగష్టు 17(వాయిస్ టుడే) కూకట్ పల్లిలో... అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్వో కార్యాలయాల ముందు బిజెపి నేతలు ధర్నాలు చేపట్టారు. దీనిలో భాగంగా బీజేపీ కార్యవర్గ సభ్యులు చరణ్ చౌదరి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు హరీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం డబ్బులు దోచుకోవడమే తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. శరణ్ చౌదరీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొత్తం కబ్జాలు చేయడమే తప్ప అభివృద్ధిని మరిచారని విమర్శించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ప్రతి నిరుపేదకు ఇల్లు కట్టించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన చూసి రాష్ట్ర ప్రజలు విసుగు చెంది మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతి బిజెపి నేత కలిసికట్టుగా పనిచేసే ప్రభుత్వ ఏర్పాటు దిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడితో కలిసి ఎమ్మార్వో కి వినతి పత్రం అందించారు.

నిత్యాన్నదానం నిర్విరామంగా కొనసాగాలి

రూ.1లక్ష విరాళం అందజేసిన పుప్పాల అజయ్ కుమార్

కూకట్పల్లి, ఆగష్టు 17(వాయిస్ టుడే): కంచిపురంలోని ప్రఖ్యాత శ్రీకంచి కామక్షి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్ర మానికి చత్రినాక నివాసి పుప్పాల అజయ్ కుమార్ లక్షరూపాయల విరాళాన్ని అందించి భక్తులపై ఉన్న తన ఉధారతను చాటారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన పలు ఆలయాలకు ఇదే తరహా తన దాతృత్వాన్ని ఆవిష్కరించి స్వామివారి కరుణ కటాక్షం పొందారు. నగరంలోని మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. జ్యోతిరాణిలు ఇందులో పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - లేకపోతే రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం

గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

సికింద్రాబాద్, తార్నాక ఆగస్టు17, (వాయిస్ టుడే ప్రతినిధి): గిరిజన జాతి మనోభావాలను దెబ్బతినే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్టీ వర్గీకరణ చేస్తామని చెప్పిన టిపిసిసి అధ్యక్షుడు ఎంపీ రేవంత్ రెడ్డి మాట్లాడిన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే గాంధీభవన్ ను, రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో దహనం చేశారు, దీని మీద ఏఐసిసి ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ,అగ్రనేత రాహుల్ గాంధీ గారు స్పందించి వివరణ కోరాలని, ఇలాంటి కులాల, జాతుల, తెగల మధ్యన చిచ్చు రేపే వ్యాఖ్యలు చేసే వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మతిస్థిమితం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి పైన వెంటనే కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని శరత్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుధాకర్ నాయక్, ఓయు ప్రధాన కార్యదర్శి సతీష్ నాయక్, సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు గణేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల్లో చిచుపెడుతున్న రేవంత్ రెడ్డిని తెలంగాణలో తిరగబోనివ్వం

బీఆర్ఎస్వి గిరిజన రాష్ట్ర విద్యార్థి నాయకుడు

సికిందరాబాద్, తార్నాక: ఆగస్ట్17, (వాయిస్ టుడే ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్టీ వర్గీకరణ చేస్తామంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్వి గిరిజన విద్యార్థులు మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బిఆర్ఎస్వి గిరిజన విద్యార్థి రాష్ట్ర నాయకుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.పోలీసులు దిష్టిబొమ్మను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా శీను నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎస్టి వర్గీకరణ చేస్తా అనడం గిరిజన్ లో చిచ్చు పెట్టి లేనిపోని రాజకీయాలకు తెరలేపుతున్న రేవంత్ రెడ్డిని తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి గిరిజనులకు క్షమాపణ చెప్పకుంటే త్వరలో గాంధీ భవనం ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఓయూ టాగూర్ ఆడిటోరియంలో గద్దర్ సంస్మరణ సభ

సికింద్రాబాద్, తార్నాక: ఆగస్టు17, (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజా వాగ్గేయకారుడు ప్రజా గాయకుడు, ప్రజా నాయకుడు, ప్రజా కళాకారుడు గద్దర్, నింగి కెగిసినా ప్రజల మదిలో జీవించి ఉన్న నాయకుడు గద్దర్, అడుగు తీసి అడిగేస్తే ప్రభంజనం సృష్టించిన నాయకుడు గద్దర్, గద్దర్ ఒక ప్రభంజనం, గద్దర్ ఒక మేల్కొలుపు అని గద్దర్ ని స్మరిస్తూ గురువారం రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని టాగూర్ ఆడిటోరియంలో గద్దర్ పాటతో ఒకరోజు అనే కార్యక్రమం ప్రొఫెసర్ కాసిం అధ్యక్షతన ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది ప్రజా గాయకులు,కవులు కళాకారులు, వందల సంఖ్యలో విద్యార్థులు, పాల్గొన్నారు. కవులు కళాకారులు గద్దర్ని స్మరిస్తూ ఏ మాటకైన, ఏ ముచ్చట అయినా అలవోకగా పాట రూపం తెచ్చే వారని, ఆయన మాటే ఒక పాటని, ఆయన జీవించి ఉన్నంతకాలం తన జీవితాన్ని పోరాటాలకు, ప్రజలకు అంకితం చేశారని.. ఆయన పోతూ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారని స్మరించుకున్నారు. అన్యాయాలని పాటలు రూపంలో ఎత్తిచూపే వారిని, పాటల్లోనే జీవించేవారని ఆయన పాడితే పాటకి ప్రాణం వచ్చేదని, ఆయన మాట పాటలతో ప్రజలు ప్రభావితం అయ్యారని, తూటాలను సైతం ఎదురు నిలిచిన గుండె ధైర్యం తనదని.... ఆయన చేసిన గొప్ప త్యాగాన్ని స్మరిస్తూ.... ఆయన్ని కొనియాడారు. ఈ సంస్మరణ సభలో కవి అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, అల్లం నారాయణ, విమలక్క, మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న మధుప్రియ మరియు కళాకారులు గాయకులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌తో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు (వాయిస్ టుడే) : జిహెచ్ఎంసి పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ పై బల్దియా ఎమ్మెల్యేలతో గురువారం హైదరాబాదులో రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ సూచనలకు అనుగుణంగా ఇళ్ల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. కొల్లూరు, ఉస్మాన్ నగర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పటాన్చెరు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అర్హులకు 10 శాతం ఇల్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో, రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందిస్తామని ఆయన తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం 18 ఆగష్టు 2023



అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్

కూకట్ పల్లి., ఆగష్టు 17(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట డివిజన్ లోని అవంతినగర్ తోటలో రూ.11 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గురువారం మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా యుజిడి సమస్యతో ఇక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు గత సంవత్సరం అనేకసార్లు విజ్ఞప్తి చేసి వినతి పత్రాలు అందించామని, ఎట్టకేలకు స్పందించిన అధికారులు పనులను శాంక్షన్ చేశారని, శాంక్షన్ చేసినప్పటికీ కాంట్రాక్టర్ మూలంగా కొంత ఆలస్యమైనా ప్రస్తుతం రానున్న పది పదిహేను రోజులలో కాంట్రాక్టర్ పూర్తి పనులు కంప్లీట్ చేస్తారని, దయచేసి వారం పది రోజులు పనులకు సహకరించాలని కోరారు. అలాగే పనులలో నాణ్యత కూడా అధికారులు ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తూ, నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాలనీ కన్వీనర్ ఐలయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సాయిబాబా టెంపుల్ సెక్రటరీ వెంకట్ రాజు, టెంపుల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు రమేష్ నాయుర్, నాగరాజు, స్వామి, భాస్కర్, శ్రీనివాస్, సతీష్ చారి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ కోటను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ (వాయిస్ టుడే): ఖిలా వరంగల్ ప్రాంతం గురువారం నాడు వివిద రాష్ట్రాల ప్రముఖులు, అధికారులు, టూరిస్ట్ లతో కొలహాలంగా మారిపోయాయి. వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తన కుటుంబ సభ్యులతో కోటను, ఖుషి మహల్ కాకతీయుల కళాఖండాలను తిలకించారు . ఎంప్లాయిస్ ప్రవిడెండ్ పండ్ ఆర్గనైజేషన్ కు సంబదించిన కేరళ గోవా, మహారాష్ట్ర మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణకు చెందిన వెస్ట్ జోన్ ఇండోర్ గేమ్స్ కోసం వివిధ హోదాల రాష్ట్ర స్థాయి అధికారులు కే సునీల్ ఎన్వోర్స్మెంట్ ఆఫీసర్ ఈపీఎఫ్ వరంగల్ యూనిట్ కు సంబంధించిన అధికారితో కోటను సందర్శించగా వారికి తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ ద్వారా కాకతీయుల చరిత్రను కళాఖండాల గూర్చి వివరించడం జరిగింది.ద

పరామర్శలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,

ముధోల్ భాజపా నాయకులు పవార్ రామారావు పాటిల్

నిర్మల్ జిల్లా.ఆగస్ట్.17(వాయిస్ టుడే ప్రతినిధి) ఖైంసా మండలం లోని ఖాత్ గాం గ్రామానికి చెందిన వరగంటి సురేష్ (35) అనారోగ్యం కారణంగా పరమపదించారు దీంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేయడం జరిగింది.వీరితో పాటు మిర్జాపూర్ ఎంపిటిసి రజాక్, మాజీ సర్పంచ్ రాము, నాగో రావు పటేల్, లక్ష్మణ్ పటేల్, శేషారావు పటేల్ ,చందర్ పటేల్, చిన్న పాపన్న ,పాండు,, గణేష్, ప్రవీణ్ ,శంకర్, మారుతి ,సాయినాథ్,గంగాధర్, నవీన్ తదితరులు ఉన్నారు.ద

నగర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

కండువాలు వేసి స్వాగతం పలికిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ఆగస్టు : 17(వాయిస్ టుడే): బిఆర్ఎస్,బిజెపి ప్రభుత్వాలలో మహిళలు అన్ని రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని గ్యాస్ ధరలతో పాటు పావలా వడ్డీ గాని రుణాలు గాని రావడం లేదని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో సవారన్ స్ట్రీట్ కు చెందిన యాభై మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారత కోసం నిరంతరం పాటు పడుతుందని ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పై భారం మోస్తూ పొదుపు సంఘాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.అందుకే మహిళలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల పద్మ,ముల్కల కవిత,అన్నే జ్యోతి, శారద, పద్మ, అనసూయ, సరళ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ యూత్ నాయకులు

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం

యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపు

జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 17,23)వాయిస్ టుడే:ఇందిరా భవన్ లో సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ యూత్ నాయకులు వేణు, తదితరులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు సమష్టిగా కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పాలనలో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వ వై ఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ యూత్ నాయకులు..

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కండువా కప్పి..పార్టీ లోకి ఆహ్వానం.. యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపు.. ఇందిరా భవన్ లో సారంగాపూర్ మం. పెంబట్ల గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ యూత్ నాయకులు వేణు, తదితరులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు సమష్టిగా కృషి చేయాలన్నారు.

కాంగ్రెస్ పాలనలో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వ వై ఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని, వ్యవసాయ పెండింగ్ బకాయిలు కూడా రద్దు చేశామని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ తో నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందుబాటులోకి తీసుకు వచ్చామని, రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశామన్నారు. 108 ప్రవేశపెట్టి ఆపదలో ఉన్నవారికి ప్రాణాలకు భరోసా కల్పించామని అన్నారు. 104 వాహనం గ్రామాలకు వెళ్లి, ఉచితంగా మందులు అందజేశామని అన్నారు. ఆడ పిల్లల సంరక్షణ కోసం బాలిక సంరక్షణ పథకం ప్రవేశపెట్టామని అన్నారు. పంట రుణాల పై, దీర్ఘకాలిక రుణాల పై రాయితీలు ఇచ్చామని అన్నారు. విత్తన రాయితీ, వ్యవసాయ పనిముట్ల పై రాయితీ కల్పించిన అంశాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా నగదు అందజేశామని గుర్తు చేశారు. మార్కెట్ లో పెరిగిన ధరల భారం సామాన్యులపై పడకుండా, ధరలను అదుపు చేసేందుకు నిరుపేదలకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందించమని అన్నారు. పెరిగిన సిలిండర్ ధర భారం ఆడబిడ్డల పై పడకుండా రాయితీ ఇచ్చిన తీరు వివరించాలని, ప్రజలను చైతన్యపర్చాలన్నారు.

కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, పొరండ్ల యూత్ కాంగ్రెస్ నాయకులు పడిగేల విష్ణువర్ధన్, సారంగాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాంపర్తి రంజిత్ తదితరులు ఉన్నారు.విద్యుత్ సరఫరా ప్రారంభించామని, వ్యవసాయ పెండింగ్ బకాయిలు కూడా రద్దు చేశామని అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ తో నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందుబాటులోకి తీసుకు వచ్చామని, రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశామన్నారు.108 ప్రవేశపెట్టి ఆపదలో ఉన్నవారికి ప్రాణాలకు భరోసా కల్పించామని అన్నారు.104 వాహనం గ్రామాలకు వెళ్లి, ఉచితంగా మందులు అందజేశామని అన్నారు. ఆడ పిల్లల సంరక్షణ కోసం బాలిక సంరక్షణ పథకం ప్రవేశపెట్టామని అన్నారు.పంట రుణాల పై, దీర్ఘకాలిక రుణాల పై రాయితీలు ఇచ్చామని అన్నారు.విత్తన రాయితీ, వ్యవసాయ పనిముట్ల పై రాయితీ కల్పించిన అంశాలను ప్రజలకు వివరించాలని అన్నారు.రైతులకు ఏక కాలంలో రుణమాఫీ, సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా నగదు అందజేశామని గుర్తు చేశారు.మార్కెట్ లో పెరిగిన ధరల భారం సామాన్యులపై పడకుండా, ధరలను అదుపు చేసేందుకు నిరుపేదలకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అందించమని అన్నారు.పెరిగిన సిలిండర్ ధర భారం ఆడబిడ్డల పై పడకుండా రాయితీ ఇచ్చిన తీరు వివరించాలని, ప్రజలను చైతన్యపర్చాలన్నారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, పొరండ్ల యూత్ కాంగ్రెస్ నాయకులు పడిగేల విష్ణువర్ధన్, సారంగాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాంపర్తి రంజిత్ తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తి

మంత్రి సమక్షంలో కాంగ్రెస్, బిజెపిలకు చెందిన 60 మంది యువత బిఆర్ఎస్‌లో చేరిక

జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 17,23)వాయిస్ టుడే :జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామం నుండి సుద్దాల వెంకటేష్ సెల్స్ మండల ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో 60 మంది యువకులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాల పట్ల ప్రతిపక్షాలు తుడిచిపెట్టుకు పోతున్నాయని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ప్రజల ఆకాంక్ష మేరకు స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టి అన్ని తెలంగాణను అన్ని రంగాలలో ప్రగతిపథాన నడిపిస్తున్న కెసిఆర్ మహోన్నత నాయకులు అని ఆయన కొనియాడారు.బిఆర్ఎస్ అంటే తిరుగులేని రాజకీయ శక్తి అని, కాంగ్రెస్,బిజెపిలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయని, కెసిఆర్ సుపరిపాలనకు అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని వివరించారు.యువతకు మంత్రి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు.

పభుత్వ పథకాలు అర్హులకే ఇవ్వాలి



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణ మరియు మండల వ్యాప్తంగా బీసీ బందు దళిత బందు, డబుల్ బెడ్ రూము లు కేవలం అధికార పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని తక్షణమే అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి అధ్వర్యంలో తహశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం కు వినతి పత్రం సమర్పించారు ఇట్టి సందర్భం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతు అర్హులైన పేద ప్రజలకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరడం లేదు అని, అన్నారు. బీసీ బందు ద్వారా లక్ష రూపాయలు ఇస్తే 50 వేలు కమిషన్ తీసుకున్న ఘనత భారతీయ రాష్ట్ర సమితి నాయకులకే దక్కిందని హెద్దేవా చేశారు. సరైన ఆధారాలతో మేము త్వరలోనే బయటపెడతామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి భూమిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పన్నాలతిరుపతి రెడ్డి మండల అధ్యక్షులు అన్నవేనివేణు, పట్టణ అధ్యక్షులు ధర్మపురి, కార్యదర్శి సామలసతీష్, చిలివేరినాగరాజ్, ఎంపిటిసి ఆకుల మహేష్, మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, సుమన్, కుంబోజిరవి, కొడిమ్యాల రామకృష్ణ, బిక్కు నాయక్, బన్నసంజీవ్,తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ పట్టణంలో గృహలక్ష్మి సర్వే

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని 7, 9 ,10 ,వార్డులలో పురపాలక కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ గృహలక్ష్మి సర్వే నిర్వహించారు అర్హుల నిజా నిర్ధారణ చేసి పలు ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. 2014-2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చినా హామీలను కేసిఆర్ వెంటనే అమలు చేయాలని మక్తల్ ఆగస్టు 17 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2014-2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నారాయణపేట జిల్లా నర్వ మండల బిజెపి నాయకులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపుమేరకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, బీసీ బందు ఇలాంటి హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలకు మోసం చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్న తరుణంలో ప్రజలకు కొత్త కొత్త పథకాల పేర్లు చెప్పి మోసం చేయడానికి పూనుకున్నాడని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ అయ్యన్న, నర్వ గ్రామ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు రెడ్డి, రవికుమార్, నరేందర్ రెడ్డి, సద్దలి అంజి రెడ్డి, జి ఆంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్

కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 17(వాయిస్ టుడే): జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో భాగంగా 'చేనేత వారోత్సవాలు' సహా పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి కే తారక రామారావు శుక్రవారం (ఆగస్టు 18) కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నారు.కరీంనగర్ పట్టణ శివార్లలోని బొమ్మకల్ బైపాస్ రోడ్డులో వీ కన్వెన్షన్‌లో చేనేత వారోత్సవాలకు మంత్రి హాజరవుతారు. అలుగునూరు పాత వంతెన వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి.గోపి, పోలీసు కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఏసీపీ ప్రతాప్, చేనేత, జౌళిశాఖ ఏడీ అశోక్‌రావు, ఆర్డీఓ మహేశ్వర్ తదితరులు వి పార్క్ కన్వెన్షన్ తోపాటు ఇతర ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లు, భద్రత, పార్కింగ్‌పై సమీక్షించారు.

బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న చిత్త శుద్ధి కార్యక్రమ అమలు పై లేకపోవడం దురదృష్టకరం: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 17,23)వాయిస్ టుడే:జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజి జెడ్పీ చైర్మన్) ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ రెండవ సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగున్నర సంత్సరాలుగా సంక్షేమ పథకాల అమలును కేవలం ప్రకటనలు మాత్రమే పరిమితం చేయడం జరిగింది.గృహలక్ష్మి ,దళిత బందు వంటి ఏ సంక్షేమ పథకాలకు అర్హులు కావాలన్న దానికి తెల్ల రేషన్ కార్డు తప్పని సరిగా అవసరం,అలాంటిది గత నాలుగున్నర సంత్సరాలుగా రేషన్ కార్డు జారీకి సంబంధించిన సైట్ నే క్లోజ్ చెయ్యడం జరిగింది.రేషన్ కార్డులు జారీ అనేది నిరంతరంగా కొనసాగాల్సిన ప్రక్రియ,అలాంటిది నాలుగున్నర సంత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చెయ్యక పోవడంతో అర్హులైన పేదవారు సంక్షేమ పథకాల లబ్ధిని పొందలేకపోతున్నారు.అర్హులైన పేదవారికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని ప్రచారం చేసుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడేమో ఇళ్ళ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు మూడు లక్షలు ఇస్తామని ప్రచారం చెయ్యడం జరుగుతుంది.ఇంటి నిర్మాణం కి సంబందించిన ప్రతి మెటీరియల్ ధరలు ప్రస్తుతం పెరిగిపోవడం జరిగింది, దానివల్ల ఇంటి నిర్మాణానికి అయ్యే వ్యయం పెంచాల్సింది పోయి,దాన్ని 5లక్షల నుండి 3లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడం జరిగింది.2022-23 ఆర్థిక సంత్సరంలో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా రాష్ట్రంలో 4లక్షల ఇళ్ళ నిర్మాణానికి 12 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఆమోదం పొందితే ఇప్పటివరకు 12 రూపాయలు కూడా ఖర్చు చెయ్యలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మరల 12 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఆమోదం పొందితే సగం ఆర్థిక సంత్సరం గడిచిపోయిన ఇప్పటివరకు దాని మజూరు ప్రక్రియ కూడా మొదలు కాలేదు.బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న చిత్త శుద్ధి కార్యక్రమ అమలు పై లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నీ ఎస్సీ డెవలప్మెంట్ ఫండ్,ఎస్టీ డెవలప్మెంట్ ఫండ్ గా మార్చి అమలులోకి తీసుకువచ్చి 7 సంత్సరాలు గడుస్తుంది. ఈ 7సంత్సరాలలో 40వేల కోట్ల రూపాయలు వీటి కింద క్యారీ ఫార్వర్డ్ చేయడం జరిగింది.దీన్ని కప్పిపుచ్చడానికి దళిత బంధు అనే పేరుతో ఒక పథకాన్ని తీసుకురావడం జరిగింది,దాన్ని తీసుకువచ్చి ఇప్పటి మూడు సంత్సరాలు గడుస్తుంది.2022-23 ఆర్థిక సంత్సరానికి దళిత బందు కింద 17,700 కోట్ల రూపాయల బడ్జెట్ ఆమోదం పొందితే ఇప్పటి వరకు అర్హత కలిగిన ఏ ఒక్క దళిత కుటుంబానికి కూడా రూపాయి సహాయం కూడా ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదు.2023-24 ఆర్థిక సంత్సరానికి మరల దళిత బంధు కింద 17,700కోట్ల రూపాయల బడ్జెట్ ఆమోదం పొంది ఇప్పటికీ ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మంజూరు పత్రాలు కూడా ఇవ్వలేదు.2022-23 ఆర్థిక సంత్సరానికి సంబంధిన దళిత బంధు కింద ఆమోదం పొందిన 17,700 కోట్లు ఏమయ్యాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి,దేశంలో ఏ ప్రభుత్వం అయిన కనీసం 50శాతం అయిన పథకాలు అమలు చేస్తుంది,కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం మొత్తానికే వాటిని అమలు చెయ్యడం లేదని,అత్యంత వెనుకబడిన బలహీన వర్గాల వారికి నాలుగు సంవత్సరాలుగా నాలుగు రూపాయలు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు,బలహీన వర్గాల వారి గురించి ఆలోచించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన లేదా అని అన్నారు.ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఇప్పుడు కొత్తగా బిసి బంధు పేరుతో లక్ష రూపాయల ఇస్తామని ఆర్భాటాలు చేయడం జరుగుతుంది.ధాన్యం కొనుగోళ్ళ విషయంలో మిల్లర్ చేతిలో మోసపోని ఒక్క రైతు కూడా లేదు,మొన్నటి వరకు రుణ మాఫీ పక్కన పెట్టీ రైతు బందు ఇస్తామన్నారు,ఇప్పుడేమో రైతు బందు పక్కన పెట్టీ రుణ మాఫీ చేస్తామని చెప్తున్నారు.దయచేసి ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరుతున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన బట్ల దినేష్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నర్సగౌడ్,అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ అంజిత్,జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, కండ్లే మదన్ ,కైలాసం తదితరులు పాల్గొన్నారు.

బాసర బీసీ హాస్టల్‌లో విద్యార్థుల అవస్థలు....

బాసర: నిర్మల్ జిల్లా బాసర బీసీ హాస్టల్ లో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం కుళ్ళిపోయిన కూరగాయలతో కూరవండి పెడుతున్నారని ఆవేదన చెందుతున్న విద్యార్థులు ఈ అన్నం తినలేక కాళికడుపులో పడుకోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తాగడానికి నీరు లేక ఇబ్బంది పడుతున్నామని వాటర్ ప్యూరిఫై పది రోజుల నుంచి పనిచేస్తుంది లేదని ఆవేదన చందారు ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామ శివారులో గల కస్తూరి భా విద్యాలయం విద్యార్థినులు గురువారం నాడు గ్రామంలో ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఇందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లిన విద్యార్థినులు ఓటు యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు, ఓటు వేసే విధానం పై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటును వినియోగించుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

గాంధీ చిత్రానికి విశేష స్పందన

ఉత్సహం చూపుతున్న విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల , ఆగస్ట్ 17 (వాయిస్ టుడే) విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని, పెంపొందించేందుకు, గాంధీ గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్న విషయం తెలిసిందే. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వీక్షించారు. ఈనెల 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్ర ప్రదర్శనకు విరామం ఇచ్చారు. కాగా ఈనెల 16న చిత్ర ప్రదర్శనను తిరిగి ప్రారంభించారు.గురువారం జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం విద్యార్థులతో కలిసి చిత్రాన్ని నటరాజ్ థియేటర్ లో వీక్షించారు. కాగా ఈ చిత్రాన్ని ఈ నెల 24 వరకు జిల్లాలోని అన్ని థియేటర్ లలో ఉచితంగా ప్రదర్శిస్తారు.

నిజాంసాగర్ - బొగ్గు గుడిసె రహదారిపై భారీ వృక్షం విరిగిపడింది

కామారెడ్డి / జుక్కల్, ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి) జుక్కల్ నియోజకవర్గం నిజాంసాగర్ మండలం లోని నిజం సాగర్- బొగ్గు గుడిసె మార్గ మధ్యలో ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షం విరిగిపడింది. దీంతో సుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. కాగా ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజేశ్వర్, గ్రామపంచాయతీ కార్యదర్శి డి. గంగారం, విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని విరిగి పడిన వృక్షాన్ని తొలగించేందుకు తీవ్రంగా కృషి చేశారు. జెసిబి తీసుకొచ్చి తొలగించాలని ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అనంతరం కటింగ్ మిషన్ లను తీసుకొచ్చి తొలగిస్తున్నారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్ ఆగస్టు 17: మక్తల్ మండలంలోని బుత్పుర్, నేరేడగం ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరించాలని గురువారం సెక్రెటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ పునరావాస/పునర్నిర్మానం రాజత్ కుమార్ కు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముంపు గ్రామాల సమస్యల పై సానుకూలంగా స్పందించి, అతి త్వరలో నోటిఫికేషన్ వేస్తామని ముంపు గ్రామాల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్పర్సన్ గా డా.మధు శేఖర్

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

వేల్పూర్: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్పర్సన్ గా డా. మధు శేఖర్ నామినేట్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్యరంగంలో విశేష అనుభవం కలిగిన ఛైర్మన్ డా. మధు శేఖర్ ఎంపిక చేయడం జరిగింది. తనను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్పర్సన్ గా నామినేట్ చేసిన అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని డా. మధు శేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డా. మధు శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. తనకు అత్యంత అప్తుడైన డా. మధు శేఖర్ గారికి ప్రతిష్టాత్మక పదవి రావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసిఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

ఛైర్పర్సన్ తో సహా మొత్తం 13 మందితో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ సంస్థ కార్యకలాపాలు నిర్వహించనుంది. ఈ బోర్డ్ లో హెల్త్ సెక్రటరీ వైస్ చైర్మన్ గా ,డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్,నిమ్స్ డైరెక్టర్ ఫైనాన్స్ సెక్రటరీ మరియు తదితరులు సభ్యులుగా ఉంటారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది కోసం శిక్షణ ఇచ్చే ఉన్నత స్థాయి సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్. ప్రత్యేక ప్రజారోగ్యం, వైద్య రంగంలో వివిధ అధ్యయనాలను చేపట్టేందుకు పరిశోధనా సంస్థగా పనిచేయనుంది. గతంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చైర్మన్ గా ఉంటున్న ఇన్స్టిట్యూట్ ని కార్పొరేషన్ గా మార్చి తొలి చైర్మన్ గా డాక్టర్ మధుశేఖర్ గారిని ప్రభుత్వం నియమించడం జరిగింది.

కీర్తి శేషులు మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి జయంతి వేడుకలకు హాజరు కావాలి

మక్తల్ ఆగస్టు 17 (వాయిస్ టుడే): తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి జయంతి వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని దేశం పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం 10 గంటలకు మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర జయంతి వేడుకలను నిర్వహించి, అనంతరం అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరవుతున్నారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కెసిఆర్ ఇచ్చిన హామీలు ? ఎప్పుడు అమలు అవుతాయి

మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు.

కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 17(వాయిస్ టుడే): బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం గేట్లు మూసివేసి కేసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా బాస సత్యనారాయణ రావు మాట్లాడుతూ దళితున్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమైంది కనీసం దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టో తెలియజేయడం జరిగింది కానీ ఎక్కడ కూడా హామీ అమలు కాలేదు కెసిఆర్ హామీలు ఇచ్చి మర్చిపోవడం అలవాటుగా మారింది దీనిని ప్రజలు గమనిస్తున్నారు కాబట్టి వెంటనే హామీలు నిలవేర్చాలని లేదంటే హామీల పితామహుడుగా చరిత్రకు ఎక్కుతారని విమర్శించారు.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ మోసకారి ప్రభుత్వం హామీలు ఇవ్వడం తప్ప ఎక్కడ కూడా అమలయ్య పరిస్థితి లేదు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రతి ఇంటికి ఉద్యోగం ఏకకాలంలో లక్ష రుణమాఫీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇలా తెలంగాణ ప్రజలను ఓట్ల మందం వాడుకొని అమలు కాని హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజల ఉసురు తప్పకుండా ఈ ప్రభుత్వానికి తగులుతుంది కాబట్టి వెంటనే ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ తర్వాతనే కొత్త పథకాలకు శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్. మండల ప్రధాన కార్యదర్శులు పాశం తిరుపతి, గాండ్ల గోపాల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దాసరి రమణారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యక సభ్యులు మునిగంటి కుమార్, మండల, జిల్లా, నాయకులు కమలాకర్ రెడ్డి, అజయ్, నారాయణ, సృజన్ రామచంద్రం, నరేందర్, అనిల్, తిరుపతి, రాజిరెడ్డి,సంజీవ్, దేవేందర్, వెంకటేష్, బూత్ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలు సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం

కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలి.. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



జమ్మికుంట(వాయిస్ టుడే): రాష్ట్రంలోని కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను, ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, రెండు పర్యాయాలు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాల ను నేటికీ సక్రమంగా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో కెసిఆర్ సర్కార్ ఉందని, రాష్ట్రంలోని కెసిఆర్ సర్కార్ మాటల ప్రభుత్వమని, పథకాలు సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అర్హులైన ప్రజలందరికీ బిఆర్ఎస్ ప్రకటించిన సంక్షేమ పథకాలు, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ లఆధ్వర్యంలో గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, వివిధ రకాల పింఛన్లు, రేషన్ కార్డులు, దళిత బంధు , నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయడంలో కెసిఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. అర్హులైన ప్రజలు ఎంతోమంది ఉన్నా నేటికీ ప్రభుత్వ పథకాలు అందడం లేదని , ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్నారు.మళ్లీ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అనేక మోసపూరితప్రకటనలు చేస్తున్నారనీ, బీసీబంధు, మైనారిటీ బంధు, గిరిజన బంధు , గృహలక్ష్మి లాంటివి ప్రకటించారు కానీ ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వడం లేదనీ విమర్శించారు. కెసిఆర్ ఇవన్నీ ఎన్నికల కోసమే ప్రకటిస్తున్నారనీ, కెసిఆర్ మాటలకు చేతలకు పొంతనలేదనీ, కెసిఆర్ మోసపు మాటలు ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని, రాబోయే కాలంలో కెసిఆర్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతమ్ రెడ్డి, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కల్లెం సత్తిరెడ్డి ,పుప్పాల రఘు, కోరే రవీందర్, తిరుపతి రెడ్డి,పల్లపు రవి,పుల్లూరి ఈశ్వర్, బేమిరి కిషన్, కొండల్ రెడ్డి, ఠాగూర్ రాజేష్, కైలాస కొట్టి గణేష్, చైతన్య రెడ్డి, అప్పం మధు యాదవ్,ఇటికల సరూప, ఠాగూర్ రాకేష్, మోడం రాజు, శనిగరపు రవి,బూరుగుపల్లి రామ్ , రామస్వామి, విజయ్, ప్రవీణ్, అన్నపూర్ణ, లక్ష్మి, సరూప,లక్ష్మి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు

పుర పాలక శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి

కరీంనగర్, ఆగష్టు 17 (వాయిస్ టుడే): రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నందున ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి అధికారులను సూచించారు. జాతీయ చేనేత దినోత్సవం 2023 లో భాగంగా కరీంనగర్ పట్టణంలోని వీ కన్వెన్షన్ హాల్లో ఉదయం నిర్వహించనున్న చేనేత వారోత్సవాల కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన నున్నారు. వారి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిపి, అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. వి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సూచించారు. అనంతరం అలుగునూరు బ్రిడ్జిపై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఏసిపి ప్రతాప్, చేనేత జౌళి శాఖ ఆర్జెడి అశోక్ రావు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వర్గంటి రామ్మోహన్ గౌడ్ బిజెపి నాయకులు

మెదక్ మనోహరాబాద్ ఆగస్టు 17 వాయిస్ టుడే న్యూస్:- తెలుగు రాష్ట్రాల్లో కీలక మార్గాల్లో రైల్వే లైన్ విస్తరణ పనులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది, తెలంగాణలో వివిధ రూట్లల్లో 433.82 కిలో మీటర్లు మేర నూతన రైల్వే లైన్లను కేంద్రం నిర్మానించనుంది . ఇందులో భాగంగా (ముద్గేడు) నుండి మేడ్చల్ డబ్లింగ్కు డోన్ లైను ఆమోదించడం జరిగింది, మహబూబ్ నగర్ డబ్లింగ్కు రైల్వే లైన్ కేంద్రం కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఈరోజు మెదక్ జిల్లా మనోహరాబాద్ రైల్వే స్టేషన్ లో, బీజేపీ రాష్ట్ర నాయకులు మెదక్ పార్లమెంట్ కన్వినర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . భారత్ మాతాకీ జై అంటూ జై నరేంద్ర మోడీ జై జై నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రవాణా సౌకర రైలు మార్గమే కాకుండా దేశ ప్రజల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని , నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని దేశ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నిరంతరం ప్రజల కోసం పాటుపడే వ్యక్తి నరేంద్ర మోడీ అని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోరబాద్ మండల అధ్యక్షుడు నరేందర్ చారి , గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా యువమోర్చా నాయకులు కిరణ్ యాదవ్, అజయ్ కుమార్, తూప్రాన్ మండల అధ్యక్షులు మహేష్ యాదవ్ , శ్రీకాంత్,అనిల్ బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మక్తల్ ఆగస్టు 17 (వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మహబూబ్నగర్ జిల్లా ఎన్నికల పార్లమెంట్ ఇన్చార్జి మంగళం జంగా యాదవ్ అన్నారు. మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలపై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలపై ప్రజల ముందు దోషులుగా ఉంచాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రజల పక్షాన పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసిసి అదికార ప్రతినిది నాగరాజు, ఎన్నారై పోలిస్ చంద్ర శేకర్ రెడ్డి, యువ నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి, పిసిసి సభ్యులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖన్, జిల్లా ఉపధ్యక్షుడు కృష్ణా రెడ్డి, జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, రాజప్ప గౌడ్, గణేష్ కుమార్, పరమేశ్వర్, మహేందర్ రెడ్డి, తులసి రాజు, నీరజ్ కుమార్, నారాయణా, అంజప్ప, మల్లేష్, వెంకటేష్, నరేందర్, నురొద్దిన్, రహమతుల్ల, ఫాయజ్, అసదుద్దీన్, రవికుమార్, కల్లూరి గోవర్ధన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తానన్న హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

ముస్తాబాద్ ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొత్త రేషన్ కార్డులు గాని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గాని, బీసీ బందు పథకం గాని, దళిత బందు, వంటి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించాలని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కస్తూరి కార్తిక్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్ , అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గిరిధర్ రెడ్డి, పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ చిట్టినేని శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కమిటీకారి పద్మ ,మండల ఉపాధ్యక్షుడు రమేష్, గూడ బాల్ రెడ్డి, మీస స్వామి, కదిరి తిరుపతి, లక్కిరెడ్డి మాధవరెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి బాద నరేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ యాదవ్, కోలామహేష్, బోయిని అజయ్,మహేందర్, ఊరెడీ రాజు, హర్షవర్ధన్, చికోటి మహేష్ , అగ్రహారం శేఖర్, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే

విద్యార్థులు, మత్తు పధార్థాలకు, దూరంగా ఉండాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 17 (వాయిస్ టుడే) సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ క్లబ్స్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై యాంటీ డ్రగ్ పెయింటింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానల్లో వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్ధాల మీద దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు.డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. మత్తు పదార్థాల మీద జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే జిల్లాలోని అన్ని పాఠశాల, కళాశాల విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలిసి యాంటీ డ్రగ్స్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు మరియు చెడు అలవాట్లను ప్రోత్సాహించే వారికి దూరంగా ఉండాలని అన్నారు.యాంటీ డ్రగ్ క్లబ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ మీద స్లోగన్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో మార్గద్రవ్యా నిర్గుణమే ధ్యేయంగా జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే వెంటనే డైల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోపంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సి.ఐ ఉపేందర్, ఎస్.ఐ రాజు, కుసుమరామయ్య పాఠశాల హెడ్ మాస్టర్ పరబ్రహ్మ మూర్తి ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కీర్తి శేషులు మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి జయంతి వేడుకలకు హాజరు కావాలి

మక్తల్ ఆగస్టు 17 (వాయిస్ టుడే) తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి జయంతి వేడుకలకు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు హజరు కావాలని దేశం పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం 10 గంటలకు మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర జయంతి వేడుకలను నిర్వహించి, అనంతరం అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరవుతున్నారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని కోరారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్ ఆగస్టు 17 (వాయిస్ టుడే) మక్తల్ మండలంలోని బుత్పూర్, నేరేడగం ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరించాలని గురువారం సెక్రెటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ పునరావాస/పునర్నిర్మానం రాజత్ కుమార్ కు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముంపు గ్రామాల సమస్యల పై సానుకూలంగా స్పందించి, అతి త్వరలో నోటిఫికేషన్ వేస్తామని ముంపు గ్రామాల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ గ్రామ సర్పంచ్ కురువ హనుమంతు, నేరేడగం గ్రామ సర్పంచ్ అశోక్ గౌడ్, ఏంపీటీసీ ఎల్లారెడ్డి, రెండు గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్‌ను కలిసిన సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ గుప్తా..

ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేత

కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (వాయిస్ టుడే) హైదరాబాద్ లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు, విఫ్. బిబి.పాటిల్ ను వారి కార్యాలయంలో కామారెడ్డి జిల్లా సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ గుప్తా మర్యాద పూర్వకంగా కలిసి ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకరించే విదంగా కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఆర్యవైశ్యులలో చాలా మంది పేదలు ఉన్నారు వారిని దృష్టిలో పెట్టుకొని వారికోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కార్పోరేషన్ ఏర్పాటు ద్వారా నిరుపేదలు అయిన ఆర్యవైశ్యులకు లబ్ధిచేకురుతుంది, అని తద్వారా పేదలు అయిన ఆర్యవైశ్యులకు ప్రభుత్వం చేయి అందిచినట్లు అవుతుంది. వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడినట్లు అవుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మంది ఆర్యవైశ్యుల ఆకాంక్ష ఆర్యవైశ్యుల కార్పోరేషన్ ద్వారా అందరికీ న్యాయం చేకూరుతుంది. కార్పోరేషన్ ఏర్పాటు పైన మీరు ప్రత్యేక చోరువ తీసుకొని సీఎం కెసిఆర్ గారి దృష్టికి తిసుకపోయి కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

కార్టూన్ పోటీల్లో బసవేశ్వర్ కు బహుమతి

కరీంనగర్ ఆగష్టు 17(వాయిస్ టుడే)హాస్యానందం పత్రిక సౌజన్యంతో ప్రముఖ సీనియర్ కార్టూనిస్ట్ బాచి, వాళ్ల అమ్మ అన్నం భాగ్యవతి పేరు మీద నిర్వహించిన కార్టూన్ల పోటీలో కరీంనగర్ వాసి, ప్రముఖ కవి పెనుగొండ బసవేశ్వర్ జ్యూరి ప్రత్యేక బహుమతిని గెలుచుకున్నారు. రెండు రాష్ట్రాలలో దాదాపు 200 మంది కార్టూనిస్టులు పాల్గొన్న ఈ పోటీలో ఆయన మంగళవారం విజయవాడలో బాలోత్సవ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కమెడియన్, నటుడు డాక్టర్ గుండు సుదర్శనం చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టులు సరసి, గోపాలకృష్ణ, పైడి శ్రీనివాస్, రమణ, బాచి, హాస్యానందం పత్రిక నిర్వాహకులు రాము ప్రత్యేకంగా ప్రశంసించారు. కాగా బహుమతి గెలుచుకున్నందుకు బసవేశ్వర్ ను కరీంనగర్ సాహిత్యకారులు అన్నవరం దేవేందర్, గాజోజు నాగభూషణం, కూకట్ల తిరుపతి, నలిమెల భాస్కర్, తోట నిర్మలారాణి, పెనుగొండ సరసిజ, వాసాల వరప్రసాద్ తదితరులు అభినందించారు.

రెగ్యులరైజ్ చేయాలని మోకాళ్లపై ఏఎన్ఎంల నిరసన

కరీంనగర్ ఆగష్టు 17(వాయిస్ టుడే)మెడికల్, హెల్త్ లోని ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అర్బన్ ఏఎన్ఎంలు మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు రమాదేవి మాట్లాడుతూ..20 సంవత్సరాలుగా పని చేసిన ఏఎన్ఎం లకు పరీక్షలు రాసి సెలెక్ట్ కావాలని ప్రభుత్వ విధించిన షరతులు బేషరతుగా ఉపసంహరించుకొని, యధావిధిగా కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పని చేసిన అన్ని రకాల కాంట్రాక్ట్, ఏఎన్ఎం లను తక్షణమే రెగ్యులర్ చేయాలని, నూతన నోటిఫికేషను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వైద్య రంగంలోని అన్ని రకాల ఉద్యోగ కార్మికులు ఏర్పడి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా నిరసన ప్రదర్శన నిర్వహించి మోకాళ్లపై నిరసనలు తెలియజేసిన వారిలో యూనియన్ నాయకులు సంపూర్ణ, స్వరూప సంతోష, సంధ్య, పుష్ప, స్రవంతి, రజిత, మానస, లావణ్య, సుప్రియ, సులోచనా తదితరులున్నారు.

ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు ల ఆహ్వానం: ప్రిన్సిపల్ ఏ.పుష్పలత

కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 17 (వాయిస్ టుడే): సాంఘిక సంక్షేమ గురుకుల/కళాశాల, లింగంపేట్, ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరంలో మిగిలి వున్న సీట్లలో అడ్మిషన్ పొందుట కొరకు అర్హులు అయిన విద్యార్థినిల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పుష్పల తోకలు పట్టణంలో కోరారు. సర్టిఫికెట్స్ తో కళాశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్ కు సర్టిఫికెట్స్ తో హాజరుకావలన్నరు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని నిజాంసాగర్ రోడ్డు దేవునిపల్లిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల/కళాశాల, (లింగంపేట్) కళాశాలకు రావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

అనాధ పిల్లలకు బుక్కులు, పెన్నులు, పండ్లు పంపిణీ

కరీంనగర్ ఆగష్టు 17(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లాలోని కేర్ నియో హెల్పింగ్ హాండ్స్ వారు నిర్వహిస్తున్న అనాధాశ్రమంలో యువ న్యాయవాది బొంకూరి మోహన్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు బుక్కులు, పెన్నులు, ఫ్రూట్స్, బిస్కెట్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా బొంకూరి మోహన్ మాట్లాడుతూ..నా జన్మదినం సందర్భంగా గాలిపెల్లి కుమార్ సహాయ సహకారాలతో అనాధ పిల్లల మధ్యన కేక్ కట్ చేసి వారితో జన్మదిన వేడుకలు జరుపున్నందుకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. జన్మదిన వేడుకలు, పెళ్లి రోజు వేడుకలు ఇలాంటివి ఉన్నప్పుడు పార్టీల పేరుతో వృథా ఖర్చులు చేయకుండా విద్యార్థులకు, అనాథలకు తగినంత సహాయం చేసిన వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ గాలిపెల్లి కుమార్, బొబ్బటి శ్రీకాంత్, సముద్రాల ఓంకార్, తాటిపల్లి జంపన్న అశోక్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను సమూలంగా అరికట్టాలి

- ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్

కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (వాయిస్ టుడే): మత్తు పదార్థాల పట్ల ఎవరు బానిసలు కాకుండా అవగాహన కల్పించడంతో పాటు వాటిని సమూలంగా అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన నార్కో సమన్వయ కమిటీ (NCORD) మూడవ సమావేశంలో మాట్లాడుతూ ఆబ్కారీ, పోలిసు, రవాణా, అటవీ, వ్యవసాయ, విద్య, వైద్య, మహిళా సంక్షేమం తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో మత్తుపదార్థాల విక్రయం, అక్రమంగా గంజాయి సాగుచేస్తున్న పంటలను గుర్తించి కేసులు నమోదు చేసి న్యాయ స్థానం ముందు నిలబెట్టాలని అన్నారు. అక్రమ మాదకద్రవ్యాల రవాణా, విక్రయంపై ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే కమిటీ దృష్టికి తెస్తే నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. పారిశ్రామిక ప్రాంతాల చుట్టు ప్రక్కల, పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో మత్తుపదార్థాల విక్రయం జరిగే అవకాశాలుంటాయని, ఆ ప్రాంతాలలో ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీ చేయాలని సూచించారు. వీధి బాలలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా అటు తల్లిదండ్రులతో పాటు, ఉపాధ్యాయులు వారి నడవడిక, ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు. ప్రారంభ దశలోనే గుర్తిస్తే సైక్రియాటిస్టు ద్వారా తగు కౌన్సిలింగ్ ఇచ్చివారిలో పరివర్తన తేగలమన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో వివిధ కార్యక్రమాలతో పాటు మత్తుపదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించుటకు కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓ,ఇంటర్మీడియేట్ అధికారులకు సూచించారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపులలో డ్రగ్స్ అమ్మకుండా చూడాలని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారికి కంటి పరీక్షలు నిర్వహించి, ఆ వ్యసనం నుండి బయటికి వచ్చేలా చికిత్స అందించాలని వైద్యాధికారికి సూచించారు. మత్తు పదారాలకు బానిసలైన వారిని గుర్తించి పునరావాస కేంద్రంలో వసతి కల్పిస్తూ వారిలో మార్పు తెచ్చుటకు కృషిచేయాలని మహిళా శిశు సంక్షేమాధికారికి సూచించారు . పరిశ్రమలలో పనిచేసే కార్మికులు మత్తుపదార్థాలకు అలవాటుపడతారని, అటువంటి అనుమానాస్పద కార్మికులు పరిశ్రమలో పనిచేస్తున్నారా అని పారిశ్రామిక యాజమాన్యాలతో సమాచారం తీసుకొని కమిటీ దృష్టికి తేవాలని సూచించారు. సర్పంచు, పంచాయతి కార్యదర్శులను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తూ క్షేత్ర స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

మంచి సమాజం నిర్మించడమే మన లక్ష్యమని అందుకు ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేస్తూ సమాచారాన్ని చేరవేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్టీఓ వాణి ,డీఈఓ రాజు, వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, వైద్య శాఖ డిపిఓ పద్మజ, ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్, డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ. లు, తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశానికై దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి, ఆగస్టు 17 (వాయిస్ టుడే): నిజాంసాగర్ లోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికై దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం ఈ నెల 28 వరకు గడవు పొడగించిందని జిల్లా విద్యాశాఖాధికారి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందగోరు అభ్యర్థులు www.navodaya.gov.in వెబ్ సైట్ నందు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆగస్టు ఇరవై నాటికి గృహలక్ష్మీ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు17(వాయిస్ టుడే): ఆగస్టు ఇరవై నాటికి గృహలక్ష్మీ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులకు సూచించారు.గురువారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గృహలక్ష్మీ పథకం దరఖాస్తుదారుల ధృవీకరణ ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించారు,గర్రెపల్లి గ్రామంలో గృహలక్ష్మి పథకానికి దాదాపు నూట తొంభై ఏడు మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటి వరకు వరకు తొంభై ఎనిమిది దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేశారని, ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఆగస్టు ఇరవై లోగా దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.గృహలక్ష్మీ పథకం కింద ప్రభుత్వం సొంత జాగా ఉన్న పేదలకు ఇండ్ల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలను అందిస్తుందని, అర్హులైన పేదలకు ఈ పథకం అందే విధంగా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.గృహలక్ష్మి మొదటి దశలో ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు వేల ఇండ్ల చొప్పున కేటాయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్దపల్లి రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు మూడు వేల చొప్పున ఇండ్లు, మంథని నియోజకవర్గానికి పదిహేను వందల ఇండ్లు, ధర్మారం మండలానికి తొమ్మిది వందల డెబ్బై ఐదు మొత్తం ఎనిమిది వేల నాలుగు వందలడెబ్బై ఐదు ఇల్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సొంత జాగా ఉన్న పేదలకు, ఆహార భద్రత కార్డు ఉన్నవారికి, రూఫ్ తో సోంత ఇండ్లు లేని వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

గంభీరావుపేట మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షుని నియామకం

గంభీరావుపేట ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా గడ్డమీది గౌతమ్ గౌడ్ ను నియమిస్తూ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేల్పుల సాయి ప్రసాద్ యాదవ్ గడ్డమీది గౌతమ్ గౌడ్ ను నియమిస్తున్నట్లు తెలియజేశారు. నియామకానికి కృషిచేసిన పొన్నం ప్రభాకర్ కు ,ఆది శ్రీనివాస్ కేకే మహేందర్ రెడ్డి కి మండల అధ్యక్షుడు హమీద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, పట్టణ శాఖ అధ్యక్షులు పాప గారి రాజు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సురేష్ , ఓరుగంటి నర్సింలు, మేడ భాస్కర్, గుర్రం రాజు గౌడ్, సాత్విక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పువ్వాడని కలిసిన అమ్మగారి పల్లి రైతులు

అశ్వాపురం, ఆగస్టు 17: (వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న సీతారామ సాగర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన అమ్మ గారి పల్లి గ్రామానికి చెందిన 35 మంది భూనిర్వాసితులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ప్రగతి భవన్ వద్ద రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ కల్పించాలని వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సూది రెడ్డి గోపిరెడ్డి, తూము చిన్న వీర రాఘవులు, అమ్మగారి పల్లి రైతులు తదితర నాయకులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు17(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండలంలోని పలు ప్రజా సమస్యల పైన, కెసిఆర్ నిరంకుశ పాలన పై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సుల్తానాబాద్ తాహసిల్దార్ కార్యాలయాన్ని బిజెపి నాయకులు ముట్టడించడం జరిగింది. సుల్తానాబాద్ మండలంలోని రోడ్లు మరమ్మతులు, రేషన్ కార్డుల పంపిణీ, డబుల్ బెడ్రూంల పంపిణీ, డ్రైనేజీ కాలువల మరమ్మతులు, లబ్ధిదారులకు, అర్హులైన వారికి రుణాలు, పథకాల మంజూరు కావడం వంటి సమస్యలను తెలియజేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులు నిరసన తెలుపుపడం జరిగింది. ఈ సందర్భంగా సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు చిత్తవేణి సదయ్య, ఎస్ ఎన్ యస్ మేడం, పెరుక రమేష్, ఏనగందుల సతీష్, బుర్ర సతీష్, నూనె మహేష్ పటేల్, మేండ శంకరయ్య, భూసారపు శ్రీనివాస్, పంతంగి శ్రీకాంత్, వీరగొని కిరణ్, దాసరి చందు పటేల్, కొత్తపల్లి రవి, బండి రఘు, సలిగండ్ల కొమురయ్య, ఆశాడపు రమేష్, మారవెని శ్రీనివాస్, రామచందర్, తదితరులు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్డీవోని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

అశ్వాపురం, ఆగస్టు 17:(వాయిస్ టుడే న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చే శ్వర రావు గురువారం ఇటీవల భద్రాచలం నూతన ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన మంగిలాల్ ను ఆర్డీవో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

జర్నలిస్టులు ఏకం కావాలి: ఎం ఎన్ చారి

తెలంగాణా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్

మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 17: విశ్వబ్రహ్మణ జర్నలిస్టులు సంఘటితంగా ఉండాలి- ఎం.ఎన్.చారీ విశ్వబ్రహ్మణులు సంఘటితంగా హక్కుల సాధన కొసం ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎం,ఎన్ చారీ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సన్నాహాక సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు తూములూరి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఉల్లోజు శ్రీనివాసా చారి అధ్యక్షతన కాప్రా ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాప్రా, మల్కాజిగిరి మండల కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొడపర్తి సదాచారీ, ఉపాధ్యక్షులుగా కందారం సదానందచారీలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో వంగల శ్రీనివాస్ చారీ, ఆకారపు నట్రాజ్, గుడిపల్లి సోమయ్యచారీ, ఎర్రోజు సత్యనారాయణ, సాతెల్లి చంద్రమౌళిచారీలు పాల్గొన్నారు. విశ్వబ్రహ్మణులు అన్ని రంగాల్లో రాణించేందుకు సంఘటితం కావాలని సంఘం సభ్యులు కొరారు.

విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా- సదాచారీ

కాప్రా ,మల్కాజిగిరి మండల విశ్వబ్రహ్మణ జర్నలిస్టు సంఘానికి నిర్విరామంగా కృషి చేస్తామని మండల అధ్యక్షులు కొడపర్తి సదాచారీ, సదానందచారీలు తెలిపారు. తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర, జిల్లా స్థాయి పెద్దల ఆదేశాలకు అనుగునంగా ఉంటూ తొటి మిత్రుల సహాయ, సహకారంతో సంఘం అభ్యున్నతి కొసం ఆహర్నిశలు పనిచేస్తామన్నారు.

జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆన్ లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 17 (వాయిస్ టుడే): విపత్తు నిర్వహణలో విశేష కృషి సల్పిన వ్యక్తులు, సంస్థల నుండి సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్ అవార్డులకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 23 న నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా విపత్తు నిర్వహణలో అద్భుతమైన పనితీరు కనబరచిన వ్యక్తులకు,సంస్థలకు భారత ప్రభుత్వం ప్రతి ఏటా అవార్డు ను అందిస్తున్నదని అన్నారు. అవార్డుకు ఎంపికైన వ్యక్తులకు, సంస్థలకు మూడు నగదు బహుమతులు అందజేస్తుందని ఆయన తెలిపారు. 2024 సంవత్సరానికి సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్ అవార్డు కు అర్హులని భావించిన వ్యక్తులు లేదా సంస్థలు https://awards.gov.in వెబ్ సైట్ నందు ఆన్ లైన్ లో ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఆ వెబ్ సైట్ ను సందర్శించాలని కలెక్టర్ పాటిల్ సూచించారు.

గాంధీ చలనచిత్రం ఈనెల 24 వరకు కొనసాగుతుంది

- జిల్లా కలెక్టర్ జతేష్ వి పాటిల్

కామారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 17 (వాయిస్ టుడే): గాంధీ చలన చిత్రం తిలకించడానికి విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో వస్తున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారిలో జాతీయ భావం పెంపొందించేందుకె రాష్ట్ర ప్రభుతం ఉచితంగా గాంధీ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నదని అన్నారు. గురువారం కామారెడ్డిలోని 4 సినిమా హాళ్లు, బాన్సువాడలో 2 థియేటర్లు, బిచ్కుంద, పిట్లం, నాగిరెడ్డి పేట లోని ఒక్కో సినిమా హాళ్ళో చిత్రం ప్రదర్శించగా 26 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 5,072 మంది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా చిత్రాన్ని తిలకించి భావోద్వేగానికి లోనయ్యారన్నారు. ఈ నెల 20 న ఆదివారం మినహా 24 వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 1. 30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు చిత్రాన్ని తిలకించే విధంగా రవాణ శాఖతో సమన్వయము చేసుకుంటూ విద్యా శాఖ పాఠశాలల వారీగా షెడ్యూల్ రూపొందించి విద్యార్థులను సినిమా హాళ్లకు తీసుకెళ్లి తిరిగి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుస్తున్నదని తెలిపారు. కామారెడ్డి లోని ప్రియా 70 ఏం ఏం లో శాంతినికేతన్, ఆర్చిడ్స్, శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులతో మండల్ విద్యాధికారి ఎల్లయ్య చిత్రం తిలకించారు.

తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

గంభీరావుపేట తాసిల్దార్ లగిశెట్టి భూపతి

గంభీరావుపేట ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న వాట్సాప్ గ్రూప్ లలో వివిధ సామాజిక మాధ్యమాలలో నూతన రేషన్ కార్డుల జారీపై వస్తున్న తప్పుడు ప్రచారాల నేపథ్యంలో తహసిల్దార్ లగిశెట్టి భూపతి మాట్లాడారు. రేషన్ కార్డులు దరఖాస్తు ఇప్పుడు అప్పుడు చేసుకోవడము అనేది ఉండదని , వెబ్సైట్ ఎప్పుడు ఓపెన్ అవుతుందో అప్పుడు అప్లై చేసుకోవచ్చని కానీ అప్రూవల్ మాత్రం ప్రభుత్వం చేతిలో ఉంటుందని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. సివిల్ సప్లై కమిషనర్ ప్రతి జిల్లా కలెక్టర్ కు, కలెక్టర్ ద్వారా ప్రతి మండల తహసిల్దార్ లకు తెలియజేస్తారని భూపతి అన్నారు. ఇది ఇలా ఉండగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైంది అని వస్తున్న అసత్య ప్రచారాలను ఎవరు నమ్మవద్దని ఒక ప్రకటనలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ప్రజలను అయోమయానికి గురిచేసెలా చేసే ప్రకటనలను ఎవరు ప్రచారంలోనికి తీసుకురావద్దని పేర్కొన్నారు.

అన్న బహుసాటే అందరికీ ఆదర్శప్రాయుడు

ముధోల్ ఎమ్మెల్యే జి.విటల్ రెడ్డి

నిర్మల్ జిల్లా.ఆగస్ట్.17(వాయిస్ టుడే ప్రతినిధి): సాహిత్యరత్న లోక్ షాహిర్ అన్న బావు సాటే అందరికీ ఆదర్శప్రాయాలని ముధోల్ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన తానూర్లో అన్నా బహుసాటే జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్న బావు సాటే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నా బహుసాటే సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మహారాష్ట్ర లోని అన్న బాహు సాటే గ్రామానికి వెళ్లి భారతరత్న ఇవ్వాలని ప్రధానమంత్రి కి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. కచ్చితంగా అన్నా బహు సాటే భారతరత్న ఇవ్వాలని సభ ముఖంగా ముక్తకంఠంతో చెప్తున్నామని అన్నారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు సాహిత్యాన్ని చదవడం వల్ల ఆలోచన తీరుపై మార్పు వస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకాంత్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ పోతారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నారాయణరావు పాటిల్, కో-ఆప్షన్ సభ్యులు గోవిందరావు పటిల్, తానూరు సర్పంచ్ విఠల్, మాజీ జడ్పిటిసి అన్న బాహు సాటే కమిటీ అధ్యక్షులు ఉత్తం భలే రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిగంబర్ పటిల్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, శివాజీ పటిల్, మాధవ్ రావు పటిల్, దేశ్పాండే, పిరజీ, విలాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

నిర్మల్ జిల్లా.ఆగస్ట్.17(వాయిస్ టుడే ప్రతినిధి) ముధోల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను సర్పంచ్ సాయినాథ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో వస్తున్న వ్యాధుల నివారణకు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని వెల్లడించారు. టీకాలను పశువుల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, రైతులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

ఉత్తమ స్టాఫ్ నర్స్‌కు సన్మానం

నిర్మల్, ఆగస్ట్.17(వాయిస్ టుడే ప్రతినిధి) మండల కేంద్రమైన బాసరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తు ఉత్తమ స్టాఫ్ నర్స్ గా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి చేతుల మీదగా శరణ్య ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గురువారం ఆసుపత్రిలో వైద్యులు ఆకాశ గడపాలే, సిహెచ్ఓ ఫయీం ఉన్నిసా బేగం, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శోభారాణి, సూపర్వైజర్లు దత్తురాం, గంగారాం, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్, ఎంఎల్ హెచ్ పి లు తిరుపతి, అశ్విని, సుభాష్ పాల్గొన్నారు.

అనాల్సిస్, మైక్రో బయోలజీ రక్త శుద్ధి యంత్రం!

గోదావరిఖని, ఆగస్టు17 (వాయిస్ టుడే) సింగరేణి ఏరియా హాస్పటల్ నందు బయో కెమిస్ట్రీ అనాల్సిస్, మైక్రో బయోలజీ రక్త శుద్ధి కంప్యూటర్ యంత్రములు మరియు మాత శిశు సంరక్షణ కేంద్రము భూమి పూజా కార్యక్రమం.చింతల శ్రీనివాస్ అర్జీ. వన్ జియం అధ్యకతన నిర్వహించారు కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ యన్. బలరాం (ఐ.ఆర్.యస్) (ఫా & ఫైనాన్స్) గారు హాజరయి శిల ఫలకములు ఆవిష్కరించి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఫా) మాట్లాడుతూ రామగుండం ఏరియా హాస్పిటల్ నందు రోగులకు వైద్య సదుపాయాలు కల్పించుటలో ఖర్చుకు వెనుకడకుండా 25 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన అత్యాధునిక అదునాతన టెక్నాలజీ గల కంప్యూటరైడ్జ్ మిషన్స్ బయో కెమిస్ట్రీ అనాల్సిస్, మైక్రో బయోలజీ రక్త నమూనాలను వికేంద్రికరించి వెను వెంటనే అందుబాటులోకి రావడం ద్వారా రోగ నిర్ధారణ తెలిసి రోగికి చికిత్స అందించుటకు ఇవి ఎంతగానో తోడ్పాటు జరుగుతుందని తెలిపారు. అలాగే సింగరేణిలో మొదటిసారి మోకాలు కీలు శాస్త్ర చికిత్స నిర్వహించడం జరుగుతుందని ముమ్ముందు కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు స్థానిక ఏరియా హాస్పిటల్ నందు అందుబాటులోకి రానున్నవని తెలిపారు. అలాగే మాత శిశు సంరక్షణ కేంద్రము కొరకు సుమారు 2 కోట్ల ఖర్చుతో నూతన భవనము నిర్మాణము కొరకు భూమి పూజ చేసి శిల ఫలకం ఆవిష్కరించారు.

అభివృద్ధి.. ఆహ్లాదం.. అధ్యాత్మికం.. ఆరోగ్యం అదే మా నినాదం

తెలంగాణలో అద్భుత నగరంగా కరీంనగర్: మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, ఆగష్టు 17 (వాయిస్ టుడే): కరీంనగర్ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని.. తనపై నమ్మకంతో మూడుసార్లు గెలిపించిన నగర ప్రజల కు రుణపడి ఉంటానని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. గణేష్ నగర్ బైపాస్ రోడ్డు మరియు అంబేద్కర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ మరియు లైటింగ్ సిస్టంను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. భావితరానికి గొప్ప నగరాన్ని అందించాలనే లక్ష్యంతో నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని.. అభివృద్ధి ఆహ్లాదం ఆధ్యాత్మికం ఆరోగ్యం అనే నినాదాలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. సమైక్య పాలనలో కరీంనగర్ అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని.. నిధులు అడుగుతే గత పాలకులు వెహికల్ గా నవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. మరో ఆరు నెలల్లో అద్భుత నగరంగా కరీంనగర్ న్యూ తీర్చిదిద్దామని అన్నారు. తాను రానున్న ఎన్నికల కోసం పనిచేయడం లేదని -బావి తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తున్నాని పునరుద్ఘాటించారు. నగరాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. నగరంలో ప్రధాన రహదారులతో పాటు లింక్ రోడ్లను, నగర కూడళ్లను అద్భుతంగా నిర్మించామని వెల్లడించారు. దానిలో భాగంగా గణేష్ నగర్ బైపాస్ రాజా టాకీస్ రోడ్ శాతవాహన యూనివర్సిటీ రోడ్లను అభివృద్ధి చేశామని అన్నారు. కరీంనగర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. గతంలో వర్షాకాలం వస్తే లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంఅవుతుండేవని.. నగరాన్ని ముందుచూపుతో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కరీంనగర్ అభివృద్ధికి మరో 132 కోట్లు మంజూరయ్యాయని టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని మిగిలి ఉన్న రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు జిల్లా కలెక్టర్ బి గోపి జాయింట్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, డివిజన్ కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 19న ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహణ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 5కే రన్ నిర్వహణ

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 17(వాయిస్ టుడే): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆగస్టు 19న ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 5కే రన్ నిర్వహిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో I Vote for Sure అనే నినాదంతో ప్రజలలో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఆగస్టు 19న ఉదయం 6 గంటలకు జూనియర్ కళాశాల నుంచి నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ అవగాహన ర్యాలీ 5కే రన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అమర్ నగర్, మసీద్ చౌరస్తా, జండా చౌరస్తా, సుభాష్ విగ్రహం, కమాన్ మీదుగా తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకుంటుందని, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో జరిగే ఓటర్ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ గా తాను పాల్గొనడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఓటరు ర్యాలీలో వివిధ కళాశాలల్లో విద్యార్థులు, యువకులు, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గోనాలని , ఓటు హక్కు ప్రాముఖ్యతను నలుదిక్కుల చాటే విధంగా ఘనంగా ఓటరు ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

ముస్తాబాద్ ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గోపాల్ పల్లె తండా గ్రామంలో తీజ్ ఉత్సవలలో ఘనంగా వేడుకలు. పాల్గొన్నా మండల నాయకులు జడ్పీటీసీ.గుండం.నర్సయ్య సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి సర్పంచ్ లా ఫోరమ్ అధ్యక్షులు కిషన్ రావు బిఆర్ఎస్ .పార్టీ మండల అధ్యక్షులు బూంపెల్లి సురేందర్ రావు .రామ్ లక్ష్మిన్ పల్లె సర్పంచ్ ధర్మ రవీందర్ గ్రామస్తులు మండల నాయకులకు శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.

జమ్మికుంటలో చోద్యం చూస్తున్న అధికారులు

జమ్మికుంట(వాయిస్ టుడే): ఎన్నో ఎండ్లుగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లో ఉన్న ఒక పెద్ద సమస్య వీధి గోవుల సమస్య. ఎన్ని ప్రమాదాలు జరిగినా కూడా కనీసం పట్టించుకోని అధికారులు. గత కొన్ని సంవతసరాల నుండి జమ్మికుంట మున్సిపాలిటీలోని గాంధీ చౌరస్తా మరియు వీనవంక మెయిన్ రోడ్‌లో గోవుల బెడద ఎంత జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు. కనీసం ఈ సమస్యను నిమ్మకు నీరత్తినట్టు ఉంటున్నారు. కనీసం ఇక నైన అధికారులు ఈ సమస్యను పట్టించుకుని పరిష్కారం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఏఎన్ఎంల నిరసన మూడవరోజు

కామారెడ్డి పట్టణం, ఆగస్టు 17 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు కాంట్రాక్టు ఏ ఎన్ యంల సమ్మె మూడవ రోజు కొనసాగుతుంది. ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోకాళ్ళ పైన నిరసన తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులను బేశరత్తుగా రెగ్యులర్ చేయాలాని నోటిఫికేషన్ క్యాన్సిల్ చేసి 11వ పిఆర్సి ప్రకారం వేతనం చెల్లించాలని 500 రూపాయలు వ్యాక్సిన్ అలవెన్స్ 2500 యూనిఫామ్ అలవెన్స్ ఇవ్వాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మెడికల్ సెలవులు ఇవ్వాలని వెంటనే ఏఎన్ఎం ల అందర్నీ సూపర్ న్యూమరి ఈ పోస్టులు క్రియేట్ చేసి రెగ్యులరైజ్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కవిత రేణుక రేణుక రజనీత దీవెన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా నాయకులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల నియోజకవర్గానికి సిఆర్ఆర్ గ్రాంట్ క్రింద 14.30 కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 17,23)వాయిస్ టుడే : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం పెద్దాపుర్ రామారావుపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణానికి 2 కోట్ల 80 లక్షలు,యెకిన్పూర్ సంగెం మధ్య బ్రిడ్జి నిర్మాణానికి 1 కోటి 50 లక్షలు,కోరుట్ల జంబి గద్దె సంగెం మధ్య బ్రిడ్జి నిర్మాణానికి 3 కోట్ల 80 లక్షలు,కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణానికి 4 కోట్లు, మల్లాపూర్ ఒడ్డెర కాలనీ బ్రిడ్జి నిర్మాణానికి 2 కోట్ల 20 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు తెలిపారు.ం

స్థానిక మంత్రి కేటీఆర్ కేజీ టు పీజీ విద్యాసంస్థల గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు

గంభీరావుపేటలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు

గంభీరావుపేట ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి ఎస్ఎఫ్ఐ నాయకుల జీపు యాత్ర చేరుకుంది ఆగస్టు 16వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర ఈనెల 20వ తేదీ వరకు కొనసాగుతుందని నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కేజీ టు పీజీ విద్యాసంస్థలను ప్రారంభించిన క్రమంలో రాష్ట్రంలో కేజీ టు పీజీ విద్యాసంస్థల గురించి కే టి ఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఇక్కడ చదువుకుంటున్నటు వంటి విద్యార్థిని విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, ముఖ్యంగా ముఖ్యంగా వివిధ జిల్లాల నుండి అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేదని అన్నారు . అందువల్ల విద్యార్థులు తిరిగి అడ్మిషన్లు తీసుకొని వెనక్కి వెళ్లి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ ను నిర్మించి విద్యార్థులకు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు స్కాలర్ షిప్ రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఐదు వేల స్కాలర్ షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బొగ్గు బాయి బాట...!

గోదావరిఖని, ఆగస్టు 17 (వాయిస్ టుడే): సింగరేణి బొగ్గు బాయ్ లో. సోమారపు సింగరేణి బాయ్ బాట. మాజీ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు. డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాజీ ఎమ్మెల్యే మాజీ ఆర్టీసీ చైర్మన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సోమారపు సత్యనారాయణ . సింగరేణి కార్మికులను కలిసి భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గోదావరిఖని ఎన్టిపిసికి వచ్చినప్పుడు సింగరేణి నీ ప్రైవేట్ కర్ణ చేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం లేదని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా వారి పదేపదే చెప్పినారు చెప్తున్నారు కెసిఆర్ ప్రభుత్వం వారి మంత్రులు ఎమ్మెల్యేలు త్వరలో వచ్చే ఎలక్షన్లో దొడ్డిదారిన గెలవాలని ఉద్దేశంతో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వాం వాటా 49 పర్సెంట్ అయితే కేసీఆర్ ప్రభుత్వ వాటా 51. పర్సెంట్ వాటా కెసిఆర్ కుటుంబం లాభాల పడాలని ఉద్దేశంతో అసలు లాభాల్లో ముందున్న సింగరేణి ప్రైవేట్ కరణ చేసి లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థను సర్వనాశనం చేసేందుకు చూస్తున్నారు కేసీఆర్ బంగారు కుటుంబం అని అన్నారు తాడిచెర్ల మైనను ప్రైవేట్ పరం చేసింది కెసిఆర్ కేసీఆర్ ప్రభుత్వం కాదా. కల్వచర్ల మైనును తెలంగాణ ప్రభుత్వం వేలంపాట ద్వారా దక్కించుకోకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం నిజం కాదా. ఇక్కడ ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పి. ఒరిస్సా నైన్ బ్లాక్ లను సింగరేణి సంస్థల ద్వారా వేలంపాట ద్వారా పాడి కైవసం చేసుకొని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం వాస్తవం కాదా. త్వరలో జరిగే అసెంబ్లీ ఎలక్షన్లో గెలవాలని దురుద్దేశంతో అబద్ధాలు చెబుతున్నారు. సింగరేణి కార్మికులకు కార్మికుల కుటుంబాలకు నరేంద్ర మోడీ 1 రూపాయి తీసుకోకుండా కోవిడ్ షీల్డ్ కోవిషీల్డ్ ఇంజక్షన్ కనిపెట్టి సింగరేణి కార్మికులను కార్మికుల కుటుంబాలను దేశాన్ని దేశ ప్రజలను ప్రపంచ దేశాలను కాపాడిన గొప్ప వ్యక్తి మన నరేంద్ర మోడీ అని మనందరికీ తెలుసు మాన వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో సింగరేణి కార్మికులకు సింగరేణి స్థలంలో నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు ఇప్పించింది అంతేకాదు కార్మికులకు రిటైర్ అయిన తర్వాత పింఛన్ ఇవ్వాలని సింగరేణి సంస్థతో మాట్లాడి అప్పుడున్న ప్రభుత్వంతో కొట్లాడి పింఛన్ ఇప్పించిన గొప్ప వ్యక్తి ఎంపీ వెంకటస్వామి.. రౌడీయిజం అధికార దుర్వినియోగాలు ఉద్యోగాలు అమ్ముకోవడాలు ప్రజలను నమ్మించి నట్టేట మంచోడు నాకు చేతకాదు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ పి మల్లికార్జున్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ముదిరాజ్. రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్. వీరన్న. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్. కోదాటి ప్రవీణ్ రాచకొండ కోటేశ్వర్ సాగి కిషన్ రావు ఎయిర్టెల్ సునీల్ సురేందర్ పటేల్ నర్సింగ్ దొర మల్లేష్ యాదవ్ తిప్పారపు మధు. బండారి శ్యాం కుమార్. గడ్డం మధు. మామిడి వీరేశం బుంగ మహేష్ భాష బోయిన వాసు బిక్షపతి కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పనకు నివేదికలు ఇవ్వండి: కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (వాయిస్ టుడే): అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పన కు నివేదికలు అందజేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి మిని సమావేశపు హాలులో పోషణవాటిక, నిత్యావసర వస్తువులు సరఫరా, న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటు, అంగన్వాడి భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పక్కా భవనాలున్న అంగన్వాడీ కేంద్రాల్లో 100 పోషణ వాటిక, 100 ఆర్ ప్లాంట్లు, 100 రెయిన్ వాటర్ సంరక్షణకు ఎంపిక చేయాలని సూచించారు. ప్రతి నెలా 10వ తేదీలోగా చిన్నారులకు గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్ పూర్తి చేయాలని, వివరాలను పోషణ్ ట్రాకర్ నమోదులు చేయాలని చెప్పారు. జిల్లాలో తీవ్ర పోషణ లోపం ఉన్నట్లు గుర్తించిన 683 మంది, అలాగే అతితీవ్రపోషణ లోపం ఉన్నట్లు గుర్తించిన 2293 చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పోషణలోపాలను అధిగమించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గృహ హింసకు గురయ్యే మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన సఖి కేంద్రం 24 గంటలు పనిచేస్తుందని. 13 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1098 కాల్ సెంటరు కానీ నేరుగా సఖి కేంద్రానికి వచ్చి పిర్యాలు చేసిన తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలని చెప్పారు. చిన్నారులకు పోషకాలతో కూడిన నాణ్యమైన

ఆహారాన్ని అందించేందుకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటు చేశామని, న్యూట్రీ గార్డెన్లు నిర్వహణ, ఏర్పాటుపై నివేదికలు అందచేయాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు జరిగే కార్యక్రమాలు పర్యవేక్షణకు సిడిపిఓలకు బాధ్యతలు అప్పగించేందుకు జాబితా సిద్ధం చేయాలని మహిళా శిశు సంక్షేమ అధికారిని ఆదేశించారు. దివ్యాంగులకు ఆర్థిక సాయం అందించేందుకు ఆన్లైన్ పోర్టల్లో వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు అందచేయాలని సిడిపిఓలను ఆదేశించారు. జిల్లాలోని గడువు 2060 అంగన్వాడీ కేంద్రాల్లో 853 భవనాలకు సొంత భవనాలు, 755 అద్దె, 452 రెంట్ ఫ్రీ భవనాలలోని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు బాలామృతం, స్పాట్ ఫీడింగ్ అందచేస్తున్నట్లు చెప్పారు. 3 నుండి 6 సంవత్సరాలలోపు విద్యార్థులకు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మణుగూరులోని బాలల సంరక్షణ కేంద్రంలో సౌకర్యాలపై నివేదికలు అందచేయాలని చెప్పారు. జనవరిలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్లో 31 మందిని, జూలైలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో 33 మంది చిన్నారులను గుర్తించి వారి సంరక్షణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సిఎస్ఆర్, ఎసిసిఏ నిధులతో నిర్మిస్తున్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ ప్రగతిపై నివేదికలు అందచేయాలని, అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని పిఆర్, మహిళ సంక్షేమ అధికారులను ఆదేశించారు. 250 అంగన్వాడీ కేంద్రాలు ఆధునీకరణకు పనులు చేపట్టాలని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో వివిధ పథకాల ద్వారా చేపట్టిన పనులను నిశిత పరిశీలన చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర వస్తువులు సరఫరాలో ఎలాంటి జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని రవాణాకు ఇబ్బందులున్న కేంద్రాల జాబితా అందచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ అధికారి సబిత, అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు, ఏసిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి!

పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 17 (వాయిస్ టుడే) గోదావరిఖని. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయంలో రామగుండం పట్టణ సమాఖ్య గురువారం నిర్వహించిన మొదటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే సత్సంకల్పంతో టి హబ్, వి హబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా సంస్థల ప్రోత్సాహంతో స్థానిక మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.రామగుండం కు ఆయా సంస్థల ప్రతినిధులను ఆహ్వానించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు. నిరుపేద మహిళలకు రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ లో వందలాది మంది మహిళలకు శిక్షణ ఇప్పిస్తున్నామని అన్నారు. వారికి త్వరలో ప్రభుత్వ సహాయంతో ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందజేస్తామని అన్నారు. స్వ గృహ ఫుడ్స్ ఏర్పాటు చేస్తే సహకరిస్తామని అన్నారు. రామగుండం పట్టణ సమాఖ్య నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ పది వేలకు పైగా మహిళలు సభ్యత్వం కలిగి ఉన్న ఈ సమాఖ్య కు ప్రాతినిధ్యం వహించడం గొప్ప భాద్యతని అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని,కన్నూరి సతీష్ , కమీషనర్ సి హెచ్ నాగేశ్వర్ నాయకులు పొన్నం లక్ష్మణ్,నీల గణేష్, మెప్మా డి ఎం సి రజనీ , రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ తదితరులు పాల్గొన్నారు

పుట్టినరోజు సందర్భంగా ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

మునగాల 17 ఆగస్టు (వాయిస్ టుడే): నేడు మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఆకుపాముల గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మండల ప్రధాన కార్యదర్శి బాణాల మల్లాచారి శారద దంపతుల మనుమడు విగేంద్ర చారి ద్వితీయ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు కటుకోజు నాగేంద్ర చారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశోజు ఉపేంద్ర చారి. సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలా పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులు మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషమని అలాగే ప్రతి ఒక్కరు ఇలా తమ ఇళ్లల్లో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా వారికి అందుబాటులో ఉన్న ఆశ్రమాలకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి వారికి అండగా నిలవాలని అలాగే ఇలా ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రభుత్వాలు దాతలు తోడ్పాటు అందించాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో బాబు తల్లిదండ్రులు కొడిమళ్ల. పవన్ కళ్యాణ్ చారి మణికుమారి దంపతులు కొడిమళ్ల రామాచారి వీర పాపమ్మ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు పర్వతం రామాచారి .తడక మల్ల శ్రీనివాసాచారి . నాగారపు బ్రహ్మాచారి . ఇనుగుర్తి వీరాచారి. గజ్జల రవికుమార్ జూకంటి ఉపేంద్ర చారి. జిల్లేపల్లి శ్రీధర్ చారి. ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీ విజయవంతం చేయండి: ఆవుల

కోదాడ, ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆగస్టు 27న హైదరాబాదులో జరిగే మున్నూరు కాపుల ప్లీనరీ సమావేశానికి మండల స్థాయి మున్నూరు కాపు నాయకులు తరలివచ్చి ప్లీనరీని విజయవంతం చేయాలని, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు పిలుపునిచ్చారు.

కుల, వృత్తులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం

బిసి కుల వృత్తుల వారికి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

కూసుమంచి, ఆగష్టు17: కుల, వృత్తులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తుందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వృత్తులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.ఈ ఆర్థిక సహాయం నిరంతర ప్రక్రియ ఎప్పుడైన దరఖాస్తులు చేసుకోవచ్చు అన్నారు. అర్హులైన ప్రతి బిసి కుల వృత్తిదారునికి ఒక్కొక్కరికీ దఫాల వారిగా ఈ ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఏ ప్రభుత్వం రాత్రికి రాత్రి అన్ని ఇవ్వాలేదని ఈ విషయంలో ప్రజలు గమనించాలన్నారు. అప్లై చేయని వారికి మళ్లీ అప్లై చేసే అవకాశం కల్పిస్తామన్నారు.చెప్పిన మాట, ఇచ్చిన హామి తప్పకుండా చేస్తాం అనే విషయం ప్రజలకు తేలిజేయాలన్నారు. మండలం, గ్రామ స్థాయి నాయకులు ప్రజల్లోకి వెళ్లాలి. ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరించాలన్నారు. మనల్ని శత్రువుగా భావించే వారి మేలు కోరే స్వభావం మనది అన్నారు.ప్రతి సామాన్యుడి దగ్గర నా ఫోన్ నెంబర్ ఉంది.

ఎలక్షన్ ఒన్ సైడే గెలుపు మనదే

లక్షల రూపాయలైన, కోటి రూపాయలైన చెప్పింది చేస్తామనే విషయం ప్రజలకు తెలియజేయాలి. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ముచ్చటగా మూడోసారి కేసిఆర్ ని ముఖ్యమంత్రిగా, రెండోసారి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలి. నిత్యం ప్రజల్లోనే ఉంటా.ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనలక్ష్మి, ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్,ఉమా,బోడ మంగీలాల్,రమ్యా,డిసీసీబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నాలుగు మండలాల జడ్పీటీసీలు.మండల అధ్యక్షుడు లు,కార్యదర్శులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ,ఎస్సి, ఎస్టీ, మైనారిటీలు రాజ్యాధికారం రావాలి!

గోదావరిఖని, ఆగస్టు 17 (వాయిస్ టుడే) కాజీపేట స్వామి ఆధ్వర్యంలో బిఎస్పి పార్టీలో పలువురు చేరిక నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు బీఎస్పీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సీయం అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఉన్నతమైన పదవిని తృణప్రాయంగా వదిలేసి, ప్రజలకు సేవ చేయడానికి బీఎస్పీ పార్టీ లో చేరడం జరిగినదని, తెలంగాణ రాష్ట్రములో బీసీ,ఎస్సి, ఎస్టీ, మైనారిటీలు 99% ఉన్నారని, పేద ప్రజలు బాగు పడాలంటే డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. పార్టీలో చేరిన మహిళలకు బీఎస్పీ మహిళా నాయకురాలు గోలివాడ సరిత గంగపుత్ర కండువాలు కప్పి బీఎస్పీ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు కాసిపేట స్వామి, బీఎస్పీ కార్మిక విభాగం కార్పోరేషన్ కన్వీనర్ సిరికొండ సది, అంతర్గాం మండల అధ్యక్షులు చిలుక రాంమూర్తి, నాయకులు తోకల రమేష్ లు పాల్గొనగా, బీఎస్పీ పార్టీలో మల్కాపూర్ గంగపుత్ర బెస్త సంఘం పిట్టల వెంకటేష్ గంగపుత్ర, ముత్తవేన దుర్గయ్య గంగపుత్ర, జిల్లాల కుమార్ గంగపుత్ర, ముత్తవేన తిరుపతి గంగపుత్ర, జిల్లాల సంతోష్ గంగపుత్ర, ముత్తవేన సమ్మయ్య గంగపుత్ర, బొల్లె పోశం గంగపుత్ర, జిల్లాల మహేష్ గంగపుత్ర, ముత్తవేన రజిత గంగపుత్ర, పానెం కనకలక్ష్మీ గంగపుత్ర, జిల్లాల స్వరూప గంగపుత్ర, బొల్లె రాజేశ్వరి గంగపుత్ర, జిల్లాల లక్ష్మి గంగపుత్ర , ఓడ సుజాత గంగపుత్ర, జిల్లాల స్వరూప గంగపుత్ర, ఓడ యశోద గంగపుత్ర, జిల్లాల సాగరిక గంగపుత్ర, ఓడ పద్మ గంగపుత్ర, జిల్లాల కిష్టమ్మ గంగపుత్ర, తదితరులు బీఎస్పీ పార్టీ లో చేరడం జరిగినది.

"ఓటు" ప్రాధాన్యత పై 19 న 5 కె రన్ : కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 17 (వాయిస్ టు డే): ఓటు హక్కు ప్రాధాన్యత, వినియోగం, ఓటరు నమోదు కార్యక్రమాలపై 19వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని నియోజకవర్గ తహసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. కొత్తగూడెంలో ఉదయం 6 గంటలకు కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి మండలంలోని సెంట్రల్ పార్క్ వరకు 5కే రన్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు చిన్న, పెద్ద వయోభేదం లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

ఆర్ఎస్ఎస్ సేవాభారతి ద్వారా ఉచిత ఆపరేషన్లు

మునగాల ఆగస్టు 17(వాయిస్ టుడే) మండలంలోని కొక్కిరేణి గ్రామంలోని వివేకానంద సేవాభారతి హాస్పిటల్ ద్వారా డాక్టర్ మారుతీ శర్మ సహకారంతో కామినేని హాస్పిటల్ లో రంగాపురం, తిమ్మారెడ్డి గూడెం, చాకిరాల గ్రామాల నుండి ముగ్గురు పేషెంట్స్ కి ఒకరికి గుండె ఆపరేషన్ , ఒకరికి వెన్నుపూస ఆపరేషన్, మరొకరికి కిడ్నీ ఆపరేషన్ ఉచితంగా చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కొక్కిరేణి వివేకానంద సేవాభారతి హాస్పిటల్ ఇంచార్జి కేశగాని రవి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద ప్రజలను సేవాభారతి తమ బాధ్యత తీసుకొని ఉచితంగా ఈ ఆపరేషన్లు చేయిస్తుందన్నారు. ముగ్గురు పేషెంట్లు మరియు వారి కుటుంబ సభ్యులు సేవాభారతికి మరియు కేశగాని రవికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పొంగులేటికి షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన తెల్లం వెంకట్రావు

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి షాక్ తగిలింది. నిన్నటి వరకూ ఆయనకు అండగా ఉన్న తెల్లం వెంకట్రావు తిరిగి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. ఆయనకు మంత్రి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కుక్క తోక పట్టుకొని గోదారి ఈదినట్లేనని వెంకట్ రావు కు త్వరగానే అర్థం అయిందన్నారు. అందుకే తిరిగి ఈ రోజు పార్టీలోకి వచ్చారన్నారు. వెంకట్రావు భవిష్యత్‌కు తమది బాధ్యత అని కేటీఆర్ అన్నారు.

ఖమ్మం పక్కనే ఉన్న చత్తీస్‌గడ్ పోడు భూములకు పట్టాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడ కాంగ్రెస్ నేతలు పెద్ద పెద్ద డైలాగ్స్ కొడుతున్నారన్నారు. ఎకరానికి పది క్వింటాళ్లు మాత్రమే చత్తీస్‌గడ్‌లో కొంటున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ను ఎందుకు ఆదరించాలని ప్రశ్నించారు. రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎందుకు నాలుగు వేలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేపు 25గంటల కరెంట్ ఇస్తామని అన్నా అంటారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ చాలు అంటున్నారన్నారు.

ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. "ఇలాంటి వారు మనకు అవసరమా? ఎవరికి ఏం అన్యాయం చేశారని కేసీఆర్‌కు ఓటు వేయరు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చే పథకాలు రాని ఇల్లు లేదు. కాంగ్రెస్ వాళ్లకు కూడా రైతు బంధు వస్తుంది.. తీసుకుంటున్నరు తిడుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తాం. భద్రాచలానికి శాశ్వత వరద నివారణకు కరకట్టల నిర్మాణం చేస్తాం. ఎవరెన్ని వాగినా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్. కమ్యూనిస్టులు, నక్సలైట్లు కోరుకునే సమ సమాజ స్థాపన బీఆర్ఎస్ చేస్తోంది. కర్నూల్, రాయచూర్ నుంచి కూలి పని కోసం తెలంగాణకు వస్తున్నారు. గతంలో పదిసార్లు అవకాశం ఇస్తే ఏం చేయని కాంగ్రెస్ ఇప్పుడు ఒక్క అవకాశం ఇవ్వమని అడుగుతోంది. కొందరు వచ్చి డబ్బులు ఇస్తాం అంటారు... కానీ ఓటు మాత్రం కేసీఆర్‌కే వేయండి. కేంద్రంలో మనం లేకుండా ఎవరూ ప్రధాని కాలేరు. ఇక్కడి తీర్పు మహారాష్ట్రలో మలుపు కావాలి" అని పేర్కొన్నారు.